విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం, 13 అక్టోబర్ 2025 | 8 పేజీలు

సమన్వయంతో విపత్తు నుంచి కాపాడుకుందాం

• నేడు ప్రపంచ విపత్తు నివారణ దినోత్సవం

విశాలాంధ్ర–పులివెందుల: ప్రమాదాలు, ఆపదలు చెప్పిరావు.. వాటికంతటికవే వచ్చి ప్రాణ, నష్టం కలిగిస్తాయి.. వీటి వల్ల అల్లకల్లోవవుతుంది.. కరోనా, భూకంపాలు, ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు, వరదలు ఇవన్నీ ఇటీవల కాలంలో కుదిపేశాయి.. పూర్తిస్థాయిలో నివారించలేకపోయినా విపత్తు నుంచి కొంతవరకైనా సంరక్షించుకోవచ్చని ప్రభుత్వాలు చెబుతున్నాయి. అందుకే ప్రతి ఏటా అక్టోబర్ 13వ తేదీన ప్రపంచ విపత్తు నివారణ దినోత్సవం జరుపుకుంటారు. ప్రకృతి అప్రకటిత శక్తి. ఎప్పుడు ఎక్కడ ఏ రూపంలో విరుచుకుపడుతుందో ముందే ఊహించడం కష్టం. భూకంపాలు, వరదలు, తుఫానులు, అగ్నిప్రమాదాలు, కొండచరియలు వంటి విపత్తులు మానవ జీవనాన్ని కుదిపేస్తుంటాయి.

విపత్తుల పాఠాలు

ప్రతి విపత్తు ఒక పాఠం నేర్పుతుంది. 1999లో ఒడిశా తుఫాను, 2004లో సునామీ, 2018లో కేరళ వరదలు, 2020లో కరోనా మహమ్మారి ప్రతి ఘటన మనకు సిద్ధత ఎంత కీలకమో తెలియజేశాయి. కేవలం సహాయం లేదా పునరావాసం కాదు, ముందస్తు ప్రణాళికే ప్రాణరక్షణ కవచం.

ఉద్దేశ్యం

ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యం విపత్తు లు సంభవించే ముందు ప్రజల్లో అవగాహన కల్పించడం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి నష్టం తగ్గించడం, ప్రతి కుటుంబం, పాఠశాల, గ్రామం సురక్షితంగా ఉండేలా చేయడం. భారత ప్రభుత్వం జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ద్వారా విపత్తు నివారణకు అనేక కార్యక్రమాలు చేపడుతోంది.

యువత బాధ్యత

విపత్తు నివారణ దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో పోస్టర్ ప్రదర్శనలు, క్విజ్‌లు, అవగాహన ర్యాలీలు నిర్వహిస్తారు. విద్యార్థులు తమ కుటుంబాలకు, సమాజానికి భద్రతా జాగ్రత్తల దూతలుగా మారాలి. యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి స్మార్ట్ హెచ్చరిక వ్యవస్థలు, డిజిటల్ అలర్ట్ యాప్‌లు రూపొందించడం వంటి వినూత్న ప్రయత్నాలు చేయాలి. విపత్తులను పూర్తిగా నివారించడం సాధ్యం కాకపోయినా, అవగాహన సమన్వయం ద్వారా వాటి ప్రభావాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. "విపత్తు నివారణ దినోత్సవం" మనందరికీ ఒక హెచ్చరిక.

పాఠశాల స్థాయిలో డ్రిల్లులు, గ్రామస్థాయిలో అవగాహన శిబిరాలు, అగ్నిమాపక విభాగాల శిక్షణలు మొదలైనవి నిరంతరం జరుగుతున్నాయి.

స్థానిక స్థాయిలో చర్యలు

గ్రామ, వార్డు స్థాయిలో విపత్తు కమిటీల ఏర్పాటు, వర్షాల సమయంలో క్షేత్రస్థాయిలో మానిటరింగ్, అగ్నిప్రమాదాల ముందు జాగ్రత్త చర్యలు, భవనాల భూకంప నిరోధక రూపకల్పన ఇవన్నీ విపత్తుల ప్రభావాన్ని తగ్గించే సాధనాలు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక నేడు

విశాలాంధ్ర–రాయచోటి: ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు నేడు సోమవారం ఉదయం 10 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటితో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వారి అర్జీలను జిల్లా కలెక్టరేట్‌కు వచ్చే అవసరం లేకుండా మీకోసం వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలి

విశాలాంధ్ర–అట్లూరు: మండల పరిధిలోని తంబల గొంది, బిబి సాహెబ్ పేట, కొండూరు, వరికుంట గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పనులు సంవత్సరాల తరబడి ఆగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారికి కంకర వేసిన దశలోనే పనులు ఆగిపోయాయి. వర్షాలు కురిసినప్పుడల్లా రోడ్డు మురుగుతో నిండిపోగా, ఎండలో దుమ్ముతో ప్రయాణం నరకయాతనగా మారుతోంది. పని మొదలుపెట్టి ఆగిపోయి సంవత్సరాలు గడిచాయి. కాంట్రాక్టర్లు వచ్చి కంకర వేసి వెళ్లిపోయారు. తారు వేయకపోవడంతో రహదారి పాడైపోయింది. వాహనాలు నడపడం కష్టమైపోతోందని అక్కడి ప్రజలు అంటున్నారు. ప్రజల డబ్బుతో చేపట్టిన అభివృద్ధి పనులు

..మిగతా 2లో

రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలపాలని దీక్ష

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: జిల్లాలోని రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలపాలని ఆదివారం ఉదయం టోల్ గేట్ గాంధీ విగ్రహం వద్ద బ్రహ్మణ అర్చక పురోహిత సమాఖ్య అధ్యక్షులు బి సుదర్శన్ శర్మ, కోశాధికారి మండెం సుబ్రమణ్యంశర్మ నాయకత్వంలో ధీక్ష చేపట్టారు.న్యాయమైన దీక్షకు రాజకీయాలకు అతీతంగా పలువురు నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపి ధీక్షలో కూర్చోన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ శర్మ మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గం నుంచి రాయచోటికి డైరెక్టుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక

వృద్దులు, వికలాంగులు, వితంతువులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

..మిగతా 2లో

అభివృద్ధి సంక్షేమం చంద్రబాబుకే సాధ్యం

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం ఒక్క చంద్రబాబుకే సాధ్యమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన గాలివీడు మండలంలోని అరవీడు పంచాయతీలో పర్యటించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,అధికారంలోకి వచ్చిన కేవలం ఒక సంవత్సర కాలంలోనే ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన 64 లక్షల మంది విద్యార్థుల

..మిగతా 2లో

మూడు ముడులు.. మూడు కొరడా దెబ్బలు

• బూచుపల్లె వంశీయుల ఇంట ఆచారం • కొనసాగుతున్న సంప్రదాయం

విశాలాంధ్ర–తొండూరు: మండలం పరిధిలోని బూచుపల్లె వంశీయుల ఇంట వింత ఆచారం కొనసాగుతోంది. పెళ్లికుమారుడిని మూరు సార్లు కొరడా దెబ్బలు తిన్న తర్వాత వివాహం మొదలవుతోంది. ఈ సంప్రదాయం నేటికి కొనసాగుతూనే ఉంది. పల్లె ప్రాంతాల్లో పాతచరిత్రలు, ఆచారాలు, విశ్వాసాలు ఇంకా కొనసాగుతున్నాయి. అదే రీతిగా ఈ గ్రామంలో కొనసాగుతున్న ఓ వింత ఆచారం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. పెళ్లి పీటల మీద నిల్చున్న పెళ్లికుమారుడు తన జీవితంలోని అత్యంత ముఖ్యమైన రోజున మూడు కొరడా దెబ్బలు తిని తాను 'పాప రహితుడు'గా మారుతాడని నమ్మకం ఉంది. ఈ ఆచారం ఏదో కఠినమైన శిక్షలా కాకుండా, పూర్వపు పాపానికి పశ్చాత్తాప సూచికగా భావిస్తారు.

..మిగతా 2లో

ఆచారం వెనుక కథ

కొన్ని దశాబ్దాల క్రితం గ్రామంలోని అమ్మవారి ఆలయానికి కొంతమంది వ్యక్తులు ప్రవేశించి ఒక పెట్టెను తీసుకొచ్చారు. ఆ పెటైలో అమ్మవారి ఆభరణాలు ఉన్నాయని తెలుసుకున్న తర్వాత భయంతో తిరిగి వాటిని ఆలయంలో ఉంచి, చేసిన తప్పుకు క్షమాపణలు కోరారు. అయితే అమ్మవారిని ప్రసన్నం చేసుకోవాలంటే పశ్చాత్తాపంగా ప్రతి పెళ్లికుమారుడు తన పెళ్లి రోజున మూడు కొరడా దెబ్బలు తినాలని ప్రతిజ్ఞ చేశారు. ఆ నిబంధన అప్పటి నుండి ఇప్పటి వరకు మారలేదు.

కన్నీటి కష్టాలకు..

అధికార యంత్రాంగం స్పందన

- శాశ్వత త్రాగునీటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు
- అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు

విశాలాంధ్ర– రాజంపేట: మండల కేంద్రంలోని శేషమాంబపురం గ్రామపంచాయతీలో ఉన్నటువంటి సుమారు 150 కుటుంబాలకు రానున్న రోజుల్లో త్రాగునీటి సమస్య లేకుండా శాశ్వత త్రాగునీటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. ఆదివారం విశాలాంధ్ర దినపత్రికలో శేషమాంబాపురంలో కన్నీటి కష్టాలు.. పది రోజులుగా తాగునీరు లేక అల్లాడుతున్న గ్రామ ప్రజలు అనే కథనం ప్రచురించింది.

..మిగతా 2లో

టమా'రా'

- కిలో పది.. టమోటా రైతుకు భరోసా ఏదీ ..?
- కొనుగోలుకు ముందుకు రాని వ్యాపారులు
- కష్టాల కడలిలో సాగు రైతులు

విశాలాంధ్ర–లింగాల: ఆరుగాలం కష్టించే అన్నదాతకు ప్రకృతి వైపరీత్యాలే అనుకుంటే ధర ప్రభావం కూడా వెంటాడుతోంది, ఇందుకు ధరల పతనంతో కుదేలైన టమోటా రైతు ఓ ఉదాహరణ, గిట్టుబాటు ధర లభించని కారణంగా సాగు రైతులు కష్టాల కడలిలో ఎదురీదుతున్నారు, కొనుగోలుకు వ్యాపారులు కూడా ముందుకు రాకపోవడంతో వాటిని రోడ్లపైనా పారవేస్తుండటం హృదయ విదారకరం, మరికొంత మంది రైతులు పంటను మూగజీవాలకు అప్పగించడం దురదృష్టం. పంట పండితే ధర ఉండదు ధర ఉంటే పంట ఉండదు చాలా కాలం నుంచి ఈ ప్రక్రియ రైతులను కుంగదీస్తోంది.

..మిగతా 2లో

కన్నీటి కష్టాలకు..

అధికార యంత్రాంగం స్పందన

మొదటి పేజీ తరువాయి

ఈ కథనానికి స్పందించిన అధికారులు సత్వరమే తాగునీటి పరిష్కారానికి జగనన్న కాలనీ నుండి పైపులు ఏర్పాటు చేసి నీటి సౌకర్యాన్ని అందించారు. ఇప్పటికే శాశ్వత పరిష్కారం కోసం రూ.20లక్షల రూపాయలతో పనులు చేపడుతున్నామన్నారు. చాలా వరకు పని పూర్తయిందని మరో నెల రోజుల్లో తాగునీటి ఫిల్టర్ ను అందుబాటులోకి తీసుకువస్తే భవిష్యత్తులో ప్రజలకు నీటి కొరత ఉండదన్నారు. అంతేకాకుండా గ్రామంలో ఉన్నటువంటి ప్రధాన సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్న విశాలాంధ్ర పత్రిక యాజమాన్యానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని

తిరుపతి జిల్లాలో కలపాలని దీక్ష

మొదటి పేజీ తరువాయి

కోడూరు నుంచి రాయచోటికి 92 కిలోమీటర్లు ఉండడం, పొద్దుపోయిన తరువాత రాయచోటి నుంచి కోడూరుకు బస్సులు లేకపోవడం వలన తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. రాయచోటి నుండి కడప కు వచ్చి అక్కడ నుంచి కోడూరుకు రావాల్సి ఉంటుందన్నారు. రైల్వేకోడూరు నుండి తిరుపతికి ఒక గంట ప్రయాణం అయినా అన్ని వేళల బస్సు సౌకర్యం ఉన్నందున రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలపాలని డిమాండ్ చేశారు. కోడూరు నుండి రాయచోటికి పోవాలంటే సుమారు 3 గంటల ప్రయాణం పడుతుందన్నారు. నియోజవర్గ ప్రధాన సమస్యను ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుపోయి పరిష్కరించాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారన్నారు. ఈ దీక్షల్లో బ్రహ్మణ అర్చక పురోహిత సమాఖ్య అధ్యక్షులు ఆర్ సుబ్రమణ్యం, టిడిపి నాయకులు పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, అంకిపల్లె భువనేశ్వర్, మారెళ్ల రామకృష్ణ ,భక్త జన మండలి నాయకులు ఎ నరసింహ స్వామి, వెంకటరెడ్డి, మల్లిఖార్జున, సుబ్రమణ్యం, సామాజిక కార్యకర్త మందపాటి శంకరయ్య, బిజెపి నాయకులు బత్తల సుబ్రమణ్యం తదితరులు దీక్షల్లో కూర్చొన్నారు.

అభివృద్ధి సంక్షేమం

చంద్రబాబుకే సాధ్యం

మొదటి పేజీ తరువాయి

తల్లుల ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.13,000 చొప్పున జమ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే పింఛన్లు రూ.3,000 నుండి రూ.4,000కు పెంచడం, మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేయడం, రైతులకు 'అన్నదాత సుఖీభవ' పథకం కింద ఒక్కొక్కరికి రూ.6,000 చొప్పున అందజేయడం జరిగిందని వివరించారు. అలాగే, ఉచిత బస్సు సౌకర్యం రాష్ట్రంలోని మహిళలకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలిగిస్తోందని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర ప్రజలకు సూపర్ పాలన అందుతుందన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామని పేర్కొన్నారు. టీడీపీ నాయకులు శివ నూతన గృహప్రవేశ కార్యక్రమంలోనూ మంత్రి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టమా'రా'

మొదటి పేజీ తరువాయి

వినియోగదారులకు టమోటాలు చౌకగా లభించినా సాగు రైతుకు గిట్టుబాటు కాలేదు, కనీసం సాగుకు వెచ్చించిన పెట్టుబడి కూడా దక్కలేదంటే అతిశయోక్తికాదు. మూడేళ్ల క్రితం అనూహ్యంగా టమోటాలు తీవ్ర కొరత ఏర్పడింది. కిలో టమోటాలు రూ.200లు ధర పలికింది. సామాన్యులు కొనుగోలు చేయలేని పరిస్థితిని అప్పట్లో ప్రభుత్వం గుర్తించింది. ఇతర ప్రాంతాల నుంచి పులివెందులకు తెప్పించి కిలో రూ.50లు చొప్పున ఒక్కో ఆధార్ కార్డుకు రెండేసి కిలోలు చొప్పున విక్రయించి కొరతను తాత్కాలికంగా తీర్చింది. ప్రస్తుతం ఒకలోడు టమోటాలు (114 బాక్సులు) ఖరీదు రూ.25 వేలు పలుకుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. ఈ లెక్కన బేరీజు వేసుకుంటే రైతుకు ఏ మాత్రం గిట్టుబాటు కాదని తెలుస్తోంది. పులివెందుల పరిసర ప్రాంతాల్లో టమోటో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాగు సీజన్ ప్రారంభంలో అధిక ఖర్చుతో సాగు ప్రారంభించిన రైతులు ఇప్పుడు గిట్టుబాటు ధర లేక బెంబేలెత్తిపోతున్నారు. మరోవైపు వ్యాపారులు కూడా టమోటో కొనేందుకు ముందుకు రాకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టం చేసింది. పంట దిగుబడి బాగున్నా, మార్కెట్లో డిమాండ్ లేక రైతులు తమ ఉత్పత్తిని రోడ్లపైనే పారేయాల్సిన దుస్థితి నెలకొంది. రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు ః "మాకు కనీస మద్దతు ధర ప్రకటించాలి. లేకపోతే మా కష్టం వృథా అవుతుంది. పంటపొలాలు కాకుండా మన హృదయాలు ఎండిపోతున్నాయ్" అని వేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు మార్కెట్ పరిస్థితులను పరిశీలిస్తున్నట్లు సమాచారం. కానీ రైతులు మాత్రం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. "రైతు పంటను రక్షించకపోతే, భవిష్యత్తులో ఎవరు సాగు చేస్తారు?" అనే ప్రశ్న గాలిలో మార్మోగుతోంది. ఇప్పటికైనా టమోటాలు నిల్వ చేసుకునేందుకు శీతల గిడ్డంగులు ఏర్పాటు చేస్తే రైతు శ్రమకు కొంత ఫలితం దక్కుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

మూడు ముడులు.. మూడు కొరడా దెబ్బలు

మొదటి పేజీ తరువాయి

తరతరాలుగా కొనసాగుతున్న విశ్వాసం

ఇప్పటికీ గ్రామంలోని బూచుపల్లె ఇంటి పేరు గల ప్రతి పెళ్లిలో ఈ ఆచారాన్ని ఆచరిస్తూనే ఉన్నారు. పెద్దలు, పూజారులు, గ్రామస్తుల సమక్షంలో పెళ్లికుమారుడికి మూడు కొరడా దెబ్బలు వేయడం కేవలం పాప పరిహారం మాత్రమే కాదు, పవిత్ర్యానికి ప్రతీకగా భావిస్తారు. కొందరు దీన్ని మూఢనమ్మకంగా పరిగణించినా, మరికొందరు ఇది గ్రామ సంస్కృతికి గుర్తుగా నిలుస్తుందని అంటున్నారు.

గ్రామస్తుల అభిప్రాయం

వధువు మెడలో వరుడు తాళి కట్టగానే అతడిని కుటుంబ సభ్యులు చర్నకోలతో కొట్టే ఆచారం ఉంది. ఈ సంప్రదాయం మండల పరిధిలోని భద్రంపల్లె, తొండూరు, ఇనగలూరు, లోమడ, బూచుపల్లె, బోడివారిపల్లె, మల్లేల, అగడూరు, సంతకొవ్వూరు మరికొన్ని గ్రామాల పరిధిలో కొనసాగుతూ సంప్రదాయ పద్ధతులు పాటిస్తున్నారు. ఇది శిక్ష కాదని మన పూర్వీకులు పతిజ్ఞ గుర్తుగా చేసే ఆచారం. అమ్మవారి కరుణతో కుటుంబాలు సుఖశాంతులతో ఉంటున్నాయని గ్రామపెద్దలు తెలిపారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి

సగం దాకా చేపట్టి వదిలేయడం బాధాకరమని వారు మండిపడ్డారు. ఈ రహదారిని ఆధారం గా పలు గ్రామాలకు రాకపోకలు సాగుతుం డగా, పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ప్రజలు అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంపై ఘాటుగా స్పందిస్తూ వెంటనే పనులను పునఃప్రారంభించి, తారు వేయించి రహదారిని పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

అలంకారప్రాయం రైతు భరోసా కేంద్రం

అలంకారప్రాయంగా మారడంతో ప్రజల్లో పలు విమర్శలకు తావిస్తోంది

విశాలాంధ్ర-రామసముద్రం: రైతు భరోసా కేంద్రం అలంకారప్రాయంగా మారింది మండలంలోని చొక్కాండ్లపల్లి పంచాయతీలో చొక్కాండ్లపల్లి బిక్కం వారి పల్లి గ్రామాల మధ్యలో అప్పటి వైకాపా ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించింది ఎన్నికలకు ముందు అప్పటి మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ నవాజ్ బాషా రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు ప్రారంభించి 17నెలలు కావస్తున్న ఇప్పటికీ రైతులకు అందుబాటులోకి రాలేదు లక్షల రూపాయలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం నేడు అలంకారప్రాయంగా మారడంతో ప్రజల్లో పలు విమర్శలకు తావిస్తోంది ఇప్పటికైనా అన్నమయ్య జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రైతు భరోసా కేంద్రం అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

శక్తి యాప్ సేవలు వినియోగించుకుని పోలీసు భద్రత పొందండి

విశాలాంధ్ర-కడప: శిల్పారామం సందర్శకులకు 'శక్తి' యాప్ గురించి అవగాహన కల్పించిన రిమ్స్ పి.ఎస్ ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్ శక్తి యాప్ మహిళలు, బాలికల రక్షణకు ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుందని రిమ్స్ పి.ఎస్ ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు. శక్తి యాప్ ఆవశ్యకత, ప్రాధాన్యత గురించి ఆదివారం సాయంత్రం కడప నగర శివార్ల లోని శిల్పారామం సందర్శకులకు 'రిమ్స్ పి.ఎస్ ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత. రక్షణ కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన 'శక్తి' యాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి జిల్లాలో ప్రతి మహిళ, బాలికలకు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. రిమ్స్ పిఎస్ ఎస్ఐ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ఆపద సమయంలో మహిళలు బాలికలకు ఈ శక్తి యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుందని ప్రతి మహిళ విద్యార్థులు బాలికలు సెల్ఫోన్ ప్లే స్టోర్ నందు ఈ యాప్ను డౌన్లోడ్ చేసుకుని వ్యక్తిగత వివరాలు ఫోన్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి సూచించారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: ఎర్రగుంట్లలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న జమ్మలమడుగు పట్టణానికి చెందిన కంభం సురేష్ అనే అనాథ మృతదేహానికి ఎర్రగుంట్ల సీఐ విశ్వనాథరెడ్డి మే ఐ హెల్ప్ యు వారి సహకారంతో అంత్యక్రియలు నిర్వహించారు. సురేష్ వ్యక్తిగత కారణాలతో స్థానిక మెయిన్ బజార్ లోని ఓ గదిలో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసు కొన్ని విషయం విధితమే. అనాథ మృతదేహానికి సిఐ విశ్వనాథరెడ్డి అంత్యక్రియలు నిర్వహించడం పట్ల ఈ ప్రాంత వాసులు అభినందిస్తున్నారు. ఏఎస్ఐ గురు శంకర్ రెడ్డి, పిసి మునీంద్ర తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్తో యువకుడు మృతి

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం, గుణగనపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం విషాదఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన దిద్దేకుంట సురేష్ (30) యువకుడు దురదృష్టవశాత్తు విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. సాయంత్రం సుమారు 6:30 గంటల సమయంలో గుణగనపల్లి గ్రామానికి చెందిన దేరంగుల వెంకటరాముడు పొలంలోని ట్రాన్స్ఫార్మర్ పనుల నిమిత్తం సురేష్ అక్కడికి వెళ్లగా ఈ దారుణ ఘటన జరిగింది. పనుల మధ్య అకస్మాత్తుగా విద్యుత్ ప్రవాహం అతన్ని తాకి తీవ్రంగా గాయపరచడంతో ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం తెలుసుకున్న ఎస్సై అనిల్ కుమార్ ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి తదుపరి చర్యలు ప్రారంభించారు. ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

నిరాశ్రయులకు నిత్యావసర వస్తువులు పంపిణీ

విశాలాంధ్ర-ముద్దనూరు: మండల పరిధిలోని మంగపట్నంలో ఉన్న ఆశ్రమంలో నిరాశ్రయులకు జమ్మలమడుగు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బియ్యం ప్యాకెట్లు, కూరగాయలు, పండ్లు, బ్రెడ్లను చేసారు. ఈ సందర్భంగా గవర్నర్ యమ్.కె రవీంద్ర మాట్లాడుతూ రోటరీ సంస్థ ఆధ్వర్యంలో అనేక రకాల సామాజిక, సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడమే రోటరీ సంస్థ ప్రధాన ఉద్దేశ్యము అన్నారు. ఇందులో భాగంగా యేసు కారుణాలయంలో ఉన్న అభాగ్యులను హక్కున చేర్చుకొని సేవ చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అనాథలకు 5000/- రోటరీ గవర్నర్ యం రవీంద్ర ఆర్థికంగా వారి అవసరాల ఉపయోగం కొరకు సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ రవీంద్ర, ప్రెసిడెంట్ మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి ,అసిస్టెంట్ గవర్నర్ కె.వి.మురళి ధర్ రెడ్డి,యమ్ ఆర్ వేద,పాస్టర్ మారెడ్డి పాల్గొన్నారు.

లారీ ఢీకొని లక్ష రూపాయలు విలువైన ఎనుము మృతి

విశాలాంధ్ర-బద్వేలు: మున్సిపాలిటీ పరిధిలోని మిద్దెలవారిపాలెంలో ఉండే పునగాని పుల్లయ్యకు చెందిన లక్ష రూపాయలు విలువైన ఎనుము లారీ ఢీ కొనడంతో అక్కడికక్కడే చనిపోయింది. రైతు కుటుంబానికి చెందిన పుల్లయ్య ఆ ఎనుము ద్వారా వచ్చే పాలు అమ్ముకొని జీవనం సాగించేవారు. దాదాపు లక్ష రూపాయలు విలువైన ఎనుము చనిపోవడంతో దిక్కుతో స్థితిలో ఉన్నారు. కొత్తగా నిర్మిస్తున్న హైవే రోడ్డుపైకి ఎనుము వెళ్లడంతో అటువైపు నుంచి వేగంగా వచ్చిన లారీ ఢీకొంది. అర్ధరాత్రి కావడంతో పుల్లయ్య ఎనుము కోసం ఎదురు చూసి చివరకు అక్కడికి వెళ్లి చూసేసరికి ఎనుము చనిపోయి ఉంది. కొత్త గా వేస్తున్న రోడ్డుకు ఎటువంటి కంచ లేకపోవడంతో ఎ నుములు రోడ్డుపైకి వెళ్లి చనిపోవడం జరిగిందని ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు. ఎనుము మీద ఆధారపడి జీవించే ఆ కుటుంబం పరిస్థితి దయనీయంగా మారింది. అధికారులు ఆలోచించి ఆ కుటుంబానికి నష్టపరియాలు చెల్లించాలని కోరుతున్నారు.

గోడౌన్లలో పోలీసుల తనిఖీలు

విశాలాంధ్ర-మైదుకూరు: గంజాయి, నిషేధిత మత్తు పదార్థాల రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అర్బన్ సీఐ రమణారెడ్డి, పోలీసులు మైదుకూరు పట్టణంలోని ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాలలో, ఆర్టీసీ కార్గో సర్వీసు లలో ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాలను పూర్తిగా కట్టడి చేసే క్రమంలో వివిధ ప్రాంతాల నుండి జిల్లాకు రవాణా జరగకుండా జిల్లా ఎస్.పి. ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా మైదుకూరులోని ఆర్.టి.సి బస్ స్టాండ్, ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాలు, ప్రముఖ ఆన్ లైన్ మార్కెటింగ్ కంపెనీల గోడౌన్లలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. గంజాయి రవాణా కు పాల్పడినా, సహకరించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్సిళ్లలో ఎక్కడైనా గంజాయి ఆనవాళ్లను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

ఉదయాన్నే తెరచుకుంటున్న వైన్‌షాప్

- ఉదయం అధిక ధరలకు మద్యం విక్రయాలు
- జోరుగా విడిగా మద్యం అమ్మకాలు
- తక్కువ ధర ఉన్న బ్రాండ్లను బ్లాక్ కు తరలిస్తున్న సిబ్బంది
- ఎక్సైజ్ శాఖ పర్యవేక్షణ లోపం

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: ఎక్సైజ్ శాఖ పోలీస్ వారి పర్యవేక్షణ కరువైందో వేరే కారణమో తెలియదు గాని స్థానికంగా ఉన్న మద్యం దుకాణంలో ఉదయం 7గంటలకే మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. ఉదయం పూట మద్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు అన్నచందంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10గంటలకు దుకాణం తెరవాల్సి ఉన్న నిబంధనలు పక్కనపెట్టి సూర్యోదయంతోనే దుకాణాన్ని తెరుస్తున్నారు. మందుబాబులు కోటర్ మీద 20 నుంచి 30 రూపాయలు చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. దీంతో మందు బాబులు జేబులకు చిల్లు పడుతుంది. వైన్ షాపుల్లో విడిఅమ్మకాలు అమ్మకూడదు అనే నిబంధనలను తుంగలో కలిపి విడి అమ్మకాలను జరుపుతున్నారు. దుకాణంలో నీటి ప్యాకెట్లు గ్లాసులు తిను బండారాలు అమ్మకూడదని నిబంధనలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నీళ్ల ప్యాకెట్లు గ్లాసులను అమ్ముతున్నారు. మందుబాబులు

దుకాణంలో మద్యం కొనుగోలు చేసి దుకాణం పక్కనే మద్యాన్ని సేవిస్తున్నారు. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఉన్నప్పటికీ ఇంత పెద్ద ఎత్తున ఉదయాన్నే మద్యంఅమ్మకాలు జరుగుతున్నాయంటే వారికి తెలియకుండా జరుగుతాయా అని మందుబాబులు ప్రశ్నిస్తున్నారు. పొలాల వద్ద గుట్టలను చాటుగా మద్యం తాగుతున్న వారిని నిబంధనల పేరుతో కేసులు నమోదు చేస్తున్న అధికారులు ఉదయం అమ్మకాలు వారికి తెలియవా వీరిపై చర్యలు తీసుకోరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మొలకలచెరువులో నకిలీ మద్యం తయారీ గుట్టు రట్టు కావడంతో ఎక్సైజ్

పోలీస్ శాఖ వారు గ్రామాలలో బెల్ట్ షాపులు మూయించి చర్యలు తీసుకున్నారు. కల్తీ మద్యం లింకులు ఉన్నాయని మండలంలో కర్ణాటక సరిహద్దులో ఉన్న వైన్ షాప్ ను సీజ్ చేశారు. మండల కేంద్రంలో ఉన్న వైన్ షాప్ కు మద్యం కొనుగోలుకు అధిక సంఖ్యలో వస్తున్నారు. పిటిఎంలో అక్కడ కలదు ఇక్కడ లేదని సందేహమే వలదు ఎందెందు వెతికి చూసిన మద్యం లభ్యమవుతోంది. స్థానికంగా పదుల సంఖ్యలో వైన్ షాపులో తక్కువ ధరలో లభించే బ్రాండ్లను పదుల సంఖ్యలో తీసుకెళ్లి ఇంటి వద్ద దుకాణాల వద్ద అధిక ధరలకు విక్రయిస్తున్నారు. మందుబాబులు ఏ సమయంలో వెళ్ళిన వీరికి మద్యం దొరుకుతుంది. నడి బస్టాండులో ఓ దుకాణంలో మద్యం దొరుకుతోందంటే మద్యం వ్యాపారం ఎలా జరుగుతుందో అర్థమవుతుంది. ప్రభుత్వం బెల్ట్ షాపులను అరికట్టడం నాణ్యమైన మద్యం అందిస్తాం అని ప్రకటనలు బాహాటంగా ఇస్తున్న ఇక్కడ అవి అమలు కావడం లేదు. క్షేత్రస్థాయిలో అధికారులు ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారు.

చురుగ్గా కోటి సంతకాలు

- నేడు కన్నెలూరులో రచ్చబండ - హాజరుకానున్న పిఆర్, రవి రెడ్డి

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ వైసిపి అధిష్ఠానం ఇచ్చిన పిలుపుమేరకు కోటి సంతకాల కార్యక్రమం జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పెద్దముడియం, జమ్మలమడుగు, మైలవరం మండలాల్లో చురుగ్గా సాగుతోంది. మాజీ మంత్రి, శాసనమండలి సభ్యులు పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వీలుగా ఆ పార్టీ శ్రేణులు గ్రామ గ్రామాన సంతకాలు సేకరిస్తున్నారు. ప్రతిరోజు రామసుబ్బారెడ్డి ఈ మండలాలలోని గ్రామాలను సందర్శిస్తూ నాయకులను, కార్యకర్తలను ఉత్సాహపరుస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం జమ్మలమడుగు పురపాలికలోని కన్నెలూరు గ్రామంలో జరుగు రచ్చబండ కార్యక్రమానికి రామసుబ్బారెడ్డితో పాటు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి హాజరుకానున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఇది ఇలా ఉండగా నియోజకవర్గంలోని

ఎర్రగుంట్ల, ముద్దనూరు, కొండాపురం మండలాల్లో మాత్రం ఈ కార్యక్రమం ప్రారంభించకపోవడం చర్చ నియాంశంగా మారింది. ఈ మండలాలను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి పర్యవేక్షిస్తున్న విషయం విధితమే. ఏ కారణం చేతనో ఆయన ఈ మండలాల్లో ఆ కార్యక్రమానికి శ్రీకారం చుట్టలేదు. దీంతో పార్టీ శ్రేణులు అయోమయంలో పడ్డారు. ఇదే పరిస్థితి కొనసాగితే పార్టీ కార్యక్రమాలు జనంలోకి వెళ్లే అవకాశం ఉండదని పార్టీ కార్యకర్తలు గుర్తు చేస్తున్నారు. తద్వారా ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజలకు వివరించే అవకాశం ఉండదని వారు చెబుతున్నారు.

శంకుస్థాపన చేశారు.. రోడ్డు పనులు మరిచారు

- ప్రయాణం ఎలా సాగేది బురదమయమైన రోడ్డు

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: పిటిఎం నుండి అంకిరెడ్డిపల్లి మీదుగా బెట్టకొండ తార్ రోడ్డు శంకుస్థాపన చేసి నెలల గడుస్తున్న రోడ్డు పనులు ప్రారంభించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తార్ రోడ్డు పనులు శంకుస్థాపన పరిమితమైందని రోడ్డు పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు అని ప్రశ్నిస్తున్నారు. హడావిడిగా రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు తప్ప కార్యాచరణ లేదని విమర్శిస్తున్నారు. పంచాయతీరాజ్ శాఖ ఈ రోడ్డు పనులకు 3.71 కోట్లు నిధులు మంజూరయ్యాయని శిలాఫలకంలో వేశారు. అనంతపురం చెందిన కే సి వి ఆర్ ఇన్ఫ్రా ప్రాజెక్టు వారు త్వరలో ప్రారంభిస్తామని చెప్పి నెలలు గడుస్తున్న రోడ్డు వేయడం లేదు. దీంతో ప్రజలు బురద తొక్కుకుంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నడవడానికి కూడా వీలులేని విధంగా రోడ్డు తయారయింది. ఈ రోడ్డులో ప్రతిరోజు

వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ రోడ్డు మార్గం నుండి పల్లెలకు కర్ణాటక సరిహద్దు గ్రామాలకు రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డు బురదమయం అవ్వడంతో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కిందపడి గాయపడిన సంఘటనలో జరిగాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పనులను ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

రాజాసింగ్ శాసన సభ్యత్వాన్ని రద్దు చేయండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ఇస్లాం మహా ప్రవక్త హజరత్ మహమ్మద్ ముస్తఫా సొల్లల్లాహు అలైహి వాలి వసల్లం వారి ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా మతవిద్వేష వ్యాఖ్యలు చేసిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ్యుడు రాజాసింగ్ శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, వైయస్సార్ కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగపు జిల్లా అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ కమాల్ బాషా సంయుక్తంగా డిమాండ్ చేశారు. కడప ప్రెస్ క్లబ్ లో ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ లో ఆర్ఎస్ఎస్ నిర్వహించిన ఓ సమావేశంలో ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రసంగిస్తూ మహా ప్రవక్త పట్ల అత్యంత మతవిద్వేషంతో ప్రసంగించాడని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా మహాప్రవక్త పట్ల, ఇస్లాం ,ముస్లింల పట్ల కూడా విద్వేషకర వ్యాఖ్యలు, ప్రసంగాలు చేశాడని విమర్శించారు. రాజ్యాంగంలో ప్రతి పౌరుడికి మత స్వేచ్ఛ, మత సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల ను

పాటించే హక్కు లభించిందన్నారు. అంతే కాకుండా పరమత సహనం, భిన్నత్వంలో ఏకత్వం ప్రతి ఒక్కరూ పాటించాల్సిందేనన్నారు. ఒకరి మతాన్ని మరొకరు కించపరిస్తే, దైవ దూషణకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా శిక్షించాల్సి ఉందన్నారు. కానీ ఎక్కడా కూడా రాజాసింగ్ పట్ల చర్యలు లేకపోవడం దారుణమన్నారు. అయితే ప్రజాక్షేత్రంలో ప్రజాస్వామ్యబద్ధంగా భారతీయ జనతా పార్టీకి, ఎమ్మెల్యే రాజాసింగ్ కు ప్రజలు త్వరలోనే బుద్ధి చెప్తారన్నారు. దేశంలోనే కాకుండా యావత్ ప్రపంచంలో కూడా ఇస్లాం మహా ప్రవక్త విద్వేషకర వ్యాఖ్యలు చేస్తున్న రాజాసింగ్ లాంటి వారిపై తీవ్ర నిరసన చేస్తున్నారని హెచ్చరించారు.

'రీసెర్చ్ గెరిల్లా'గా ప్రసిద్ధులైన బండి గోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: రచయితగా, పరిశోధకునిగా, సంపాదకునిగా, విమర్శకు నిగా, జర్నలిస్టుగా, పుస్తక ప్రేమికునిగా బండి గోపాల రెడ్డి బంగోరె అనే పేరుతో తెలుగు పరిశోధన రంగంలో రీసెర్చ్ గెరిల్లాగా ప్రసిద్ధులైనారని కడప రెడ్డి సేవా సమితి ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి అన్నారు. ఆదివార రం ఉదయం బండి గోపాల్ రెడ్డి 88వ జయంతి కడప రెడ్డి సేవా సమితి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తదనంతరం కొండారెడ్డి మాట్లాడుతూ బంగోరె నెల్లూరు స్థానిక చరిత్రతో రచనలు ప్రారంభించి వేమన,సిపి బ్రౌన్, గురజాడ వంటి పలువురి సాహిత్య జీవితాలపై లోతైన పరిశోధనలు చేసి తెలుగు సాహిత్య పరిశోధన రంగంలో చరిత్ర సృష్టించారన్నారు. వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి తన ప్రసంగంలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం (తిరుపతి)లో ఏర్పాటు చేసిన బ్రౌన్ రీసెర్చ్ ప్రాజెక్టు ద్వారా బంగోరె స్వయంగా సిపి బ్రౌన్ సాహిత్య చరిత్రను, బ్రౌన్ లేఖలు - ఆధునికాంధ్ర సాహిత్య చారిత్రక శకలాలు, బ్రౌన్ జాబుల్లో స్థానిక చరిత్ర శకలాలు- కడప జాబుల సంకలనం అనే గ్రంథాలను వెలుగులోకి తెచ్చారని, అంతకుముందే అంటే 1973లో బంగోరే సంకలనం చేసిన బ్రౌన్ జాబులు- తెలుగు జర్నలిజం చరిత్ర ప్రచురింపబడిందని, బ్రౌన్ లేఖలు వెలుగులోకి రావడానికి బంగోరే చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ కుప్పిరెడ్డి నాగిరెడ్డి మాట్లాడుతూ ఆయన మద్రాసులో అమెరికన్ రిపోర్టర్లులో పాత్రికేయునిగా కేవలం ఒక సంవత్సరమే పనిచేసిన తమిళనాడు రాష్ట్ర ఆర్కేవ్స్ లో తెలుగు జర్నలిజం చరిత్రను పరిశోధించారన్నారు. కోశాధికారి గుజ్జ ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ బండి గోపాల్ రెడ్డి ఇంత పని చేసి ఎందుకో నిరాశ, నిస్పృహలకు లోనై అతి చిన్న వయస్సులోనే భాక్రానంగాల్ ప్రాజెక్టు పై నుంచి దుమికి ఆత్మహత్య చేసుకోవడం అత్యం త విషాదకరమైన సంఘటన అన్నారు. కార్యక్రమంలో మద్దిక సుబ్బిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, రెడ్డి సేవాసమితి విద్యార్థినులు పాల్గొన్నారు.

న్యూస్ రీల్

రహదారి ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు మృతి

విశాలాంధ్ర-సంబేపల్లె: కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిలోని దేవపట్ల బస్ స్టాప్ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన తిక్కం కృష్ణారెడ్డి అనే వృద్ధుడు తిరుపతికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆయన టిడిపి పార్టీలో కార్యకర్తగా ఉంటూ పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తుపెట్టుకుని టిడిపి కార్యకర్త మృతి చెందిన విషయం తెలుసుకున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో స్థానిక నాయకులతో కలిసి మతదేహాన్ని సందర్శించారు. మృతదేహానికి నివాళులర్పించారు. ప్రమాదానికి గల కారణాలపై కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించారు. కార్యకర్త కుటుంబానికి పార్టీ అండదండలు ఉంటాయని తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

అంజనరెడ్డిని పరామర్శించిన మంత్రి

విశాలాంధ్ర-రామాపురం: మండల తెలుగు దేశం పార్టీ నాయకుడు అంజనా రెడ్డిని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు మండలానికి చెందిన అంజనా రెడ్డి అనారోగ్యంతో ఇటీవల ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని ఆదివారం మంత్రి ఆంజనేయ రెడ్డి గృహానికి వెళ్లి పరామర్శించికుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట మంత్రి మేనల్లుడు మౌర్య రెడ్డి కుప్పం నియోజకవర్గం పరిశీలకుడు గాజులు ఖాదర్ బాషా సరస్వతి పల్లి సింగల్ విండో అధ్యక్షుడు గాలివీటి సురేందర్ రెడ్డి కొలిమి వాండ్లపల్లె డైరెక్టర్ సహదేవరెడ్డి అర్హన విద్యా సంస్థల అధినేత మదన్ మోహన్ రెడ్డి మండల నాయకులు దేవదర్శన్ రెడ్డి చెన్న కృష్ణారెడ్డి పట్టాభిరెడ్డి బీసీ నాయకుడు రమణయ్య యాదవ్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సి డాక్టర్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని డాక్టర్లు సమస్యలు పరిష్కరించి డాక్టర్లుచేస్తున్న సమ్మెను ప్రభుత్వం విరమింపజేయాలని, ఆశాల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 14వ తేదీ మంగళవారంకడప ఆర్డీవో కార్యాలయం ఎదుట ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) కడప జిల్లా సమితి పిలుపుమేరకు ఆశా కార్యకర్తలు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవా ధ్యక్షులు గుంటి వేణుగోపాల్,ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మరియమ్మ తెలిపారు. పది రోజులపాటు విజయవాడ ధర్నా చౌక్‌లో నిరాహార దీక్షలు చేస్తున్న డాక్టర్ల సమస్యలను పరిష్కరించి యాలని డిమాండ్ చేశారు.

సిజెఐపై దాడి దేశానికి సిగ్గుచేటు

- దాడిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి సహేతుకంగా లేదు

విశాలాంధ్ర-మదనపల్లి: భారత సర్వోన్నత న్యాయస్థానం, ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ మీద ఇటీవల జరిగిన దాడి, దేశానికే సిగ్గుచేటు అని, వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన న్యాయ మూర్తిపై దాడిని ఖండిస్తూ, ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు వీసీకే పార్టీ, భారతీయ అంబేడ్కర్ సేన సంయుక్తంగా నిరసన సమావేశం నిర్వహించాయి. ఈసందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ దళితుడు కాబట్టే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాడిపై తీవ్రంగా స్పందించలేదని ఆరోపించారు. ప్రజలు న్యాయం పొందడానికి ఉన్న చివరి ఆశ్రయం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తేనని, ఆయనకే రక్షణ కల్పించలేని బలహీనమైన స్థితిలో కేంద్ర ప్రభుత్వం ఉందని, బలహీనమైన ఈ ప్రభుత్వం దేశానికి, దేశ ప్రజలకు ఏం రక్షణ కల్పిస్తుందని ప్రశ్నించారు. దేశంపైనా, దేశ రాజ్యాంగం పైనా ప్రభుత్వానికి గౌరవం ఉంటే, సిజేఐపై షూ విసిరి, భారత సుప్రీం కోర్టు గౌరవానికి భంగం కలిగించి, మన న్యాయ వ్యవస్థను ప్రపంచ దేశాల్లో చులకన చేసిన మత ఉన్మాది రాకేష్ కిషోర్ కు భారత పౌరసత్వం రద్దు చేసి, దేశ బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం విశ్రాంత పోస్టల్ సూపరింటెండెంట్ చెన్నకేశవులు మాట్లాడుతూ, జస్టిస్ గవాయ్ మీద జరిగిన దాడిని మన న్యాయ వ్యవస్థపైన, మన రాజ్యాంగం పైన, మన దేశంపైన జరిగిన దాడిగా పరిగణించాల్సి ఉందని చెప్పారు. ఇంత దారుణం జరిగినా మన ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రతిపక్ష నేత జగన్ ఏమాత్రం స్పందించక పోవడం శోచనీయమన్నారు. ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా మరియు నేషనల్ మాన్యుమెంట్ అథారిటీ పరిధిలో ఉన్నందున, ఖాజురహోలోని ఏడు అడుగుల తల లేని విగ్రహం రెనువేషన్ కొరకు సుప్రీం కోర్టులో వేసిన ఫిల్‌ను, జస్టిస్ గవాయ్ అనుమతించలేదని, ఇందులోని హేతుబద్ధతను అర్థం చేసుకోకుండా ఆయన సనాతన ధర్మాన్ని కించపరిచారని కేసు తాలూకు న్యాయవాది రాకేష్ కిశోర్ అపద్దాలు చెబుతున్నారని, ఇందులో సనాతన ధర్మాన్ని కించపరిచే అంశం ఏమీ లేదని చెప్పారు. బాబ్రీ మసీదు తీర్పు, ఆర్టికల్ 370 రద్దు వంటివి జస్టిస్ గవాయ్ సనాతన ధర్మానికి వ్యతిరేకంగానే చేశారా అని ప్రశ్నించారు. ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు కొన్ని సోషల్ మీడియా గుంపులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని, వీటిపై ప్రభుత్వాలు తీవ్రంగా స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిజేఐపై జరిగిన దాడిని ప్రజలకు వివరించి, ప్రజా ఉద్యమం నిర్మించేందుకు బాస్, వీసీకే శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వీసీకే బాస్ నాయకులు నీరుగట్టి రమణ, సొన్నికంటి రెడ్డెప్ప, వై. గంగాధర్, జి.వి. రమణ, సింగన్న, తెట్టు శ్రీనివాసులు, బండకోట రవి, బురుజు జనార్దన్, నీరుగట్టి రాజేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వై కోడూరులో పోలీసులు పల్లెనిద్ర

- గ్రామాలు శాంతికి చిహ్నాలు
- సమస్యలుంటే తమ దృష్టికి తెండి
- సీఐ విశ్వనాథరెడ్డి సూచన

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: కక్షలు కార్పన్యాల ద్వారా సాధించేది ఏమీ లేదని, కుటుంబాలు చిన్నాభిన్నమై ప్రశాంతత లోపిస్తుందని ఎర్రగుంట్ల సీఐ విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. పల్లె నిద్రలో భాగంగా శనివారం రాత్రి ఎర్రగుంట్ల పోలీసులు మండల పరిధిలోని వై కోడూరు లో గ్రామస్తులతో సమావేశం అయ్యారు. పోలీసు రికార్డుల మేరకు వై కోడూరు గ్రామం ఫ్యాక్షన్-సి కేటగిరిలో ఉన్న విషయాన్ని సిఐ గుర్తు చేశారు. కలిసి మెలిసి జీవించడం ద్వారా ప్రేమతో మెలగాలని విశ్వనాథ్ ఉద్బోధించారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెచ్చి వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భముగా సీఐ గొడవల ద్వారా కలుగు నష్టాలను వివరించిన తీరు గ్రామస్తులను ఆలోచింపజేసింది. అంతకుముందు సీఐ గ్రామానికి సంబంధించిన పలు అంశాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగమురళితో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: రాష్ట్రంలోనీ పేద కుటుంబాలలో అనారోగ్యంతో బాధపడుతున్న ఎన్నో కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ అందించడం సంతోష తగ్గ విషయమని కడప ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రెడ్డప్ప గారి మాధవి రెడ్డి అన్నారు. ఆదివారం ద్వారకా నగర్‌లోని వారి కార్యాలయం నందు అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కడప నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరు చేసిన ?8,48,265 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసి బాధ్యత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతి అవసర సమయంలో ప్రజల పక్కన ఉండేందుకు కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజాహిత పాలన వల్లే ఈ సహాయం తక్షణమే అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. చెక్కుల పంపిణీ ద్వారా కడప ప్రజలకు అండగా నిలిచిన సీఎం నారా చంద్రబాబు నాయుడుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ప్రధాని సభ ఏర్పాట్లపై సమావేశం

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: కర్నూలులో ఈ నెల 16న జరగనున్న సూపర్ జిఎస్ టి.. సూపర్ సక్సెస్ బహిరంగ సభకు దేశ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరుకానున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి అధికారులతో సమావేశం అయ్యారు. బహిరంగ సభ జరిగే కర్నూలు సమీపంలోని నన్నూరు రంగ మయూరి గ్రీన్ హిల్స్ పరిసరాల్లో వాహనాల పార్కింగ్ సదుపాయాలపై అధికారులతో సమాలోచనలు జరిపారు. గత వారం రోజులుగా భూపేష్ ఇక్కడే తిష్ట వేసి పార్కింగ్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఏపీపిఐఐసి చైర్మన్ రామరాజు కూడా పాల్గొన్నారు.

పేడ చెరువు లీకేజీని అరికడుతున్న అధికారులు



విశాలాంధ్ర-పెద్దమండ్యం: మండలంలోని సిద్దవరం పంచాయతీలో గల పేడ చెరువు ఇటీవల కురిసిన వర్షాలకు నీరు వృధాగా పోతుంటే ప్రజలు గమనించి అధికార దృష్టికి తీసుకు పోయారు. ఈ విషయమై స్పందించిన అధికారులు ఎంపీడీవో శ్రీధర్ గ్రామంలోని నాయకులతో మాట్లాడి జెసిబి సహాయంతో వృధాగా పోతున్న నీటిని, కట్టకు మరమ్మతులు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఆర్‌డిఓ అధికారులు,ఎఫ్ఈఎస్ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

కల్తీ మద్యంపై ఉద్యమానికి తరలి రండి

విశాలాంధ్ర-బద్వేలు: ఏపీ మాజీ సీఎం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్-బ్రాండ్ కల్తీ మద్యంతో ప్రాణాలు తీస్తున్న కూటమి ప్రభుత్వం నుండి రక్షణ కల్పించేందుకు నేడుఅక్టోబర్ 12వ తేదీ సోమవారంఉదయం 9:00 గంటలకు , బద్వేలు పట్టణంలో సిద్ధవటం రోడ్డు ఎన్‌జీవోకాలనీ వద్దనున్న రాజశేఖర రెడ్డి విగ్రహం వద్ద నుంచి మహిళలు, ప్రజలు, వైసీపీ శ్రేణులుతో కలిసి వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టి ర్యాలీగా వెళ్ళి సిద్ధవటం రోడ్డు లోనున్న (ఎక్సైజ్ శాఖ అధికారి) కి వినతిపత్రం అందజేయనున్నట్లు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , ఎమ్మెల్యే డాక్టర్ సుధ, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలియజేసిన కార్యక్రమానికి ఆల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, మాజీ డైరెక్టర్లు, ఏరియా కన్వీనర్లు, కౌన్సిలర్లు, బూత్ కన్వీనర్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతన్నలు, అందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు సుందర్ రామీ రెడ్డి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో నుజ్జు నుజ్జయిన ద్విచక్రవాహనం

విశాలాంధ్ర-గాలివీడు: ఆరవీడు వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో ద్విచక్రవాహనం నుజ్జునుజ్జయింది. స్థానికుల కథనం మేరకు ఆదివారం మధ్యాహ్నం అరవీడు ఆంజనేయ స్వామి ఆలయం కూర్మయగారి పల్లె మలుపు వద్ద ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును మద్యం మత్తులో ఉన్న వాహన చోదకుడు వేగంగా వెనుక నుండి వచ్చి ఢీ కొనడంతో ప్రమాదం జరిగింది. అయితే మద్యం మత్తులో ఉన్న వాహన చోదకుడు బస్సును తప్పించే ప్రయత్నంలో వాహనం నుండి దుకేయడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ప్రమాదంలో బస్సును ఢీకొన్నపుడు పెద్ద శబ్దం రావడంతో బస్సులోని సిబ్బంది, ప్రయాణికులు క్రిందకు దిగి వాహనదారున్ని మందలించడంతో బైక్‌ను అక్కడే వదిలేసి వెళ్లిపోయాడు.ప్రమాదానికి కారణమైన వాహనదారుడు వివరాలు తెలియాల్సి ఉంది.

నిరుద్యోగ యువతకు భృతి ఇవ్వాలి: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్: అఖిల భారత యువజన సమాఖ్య నేడు కడప నగర ముఖ్య నాయకుల సమావేశం హెూచ్చిమిన్ భవన్ నందు నిర్వహించడం జరిగింది, ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18మాసాలు పైబడి అవుతున్న నిరుద్యోగ యువత పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. గత పది సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ బ్లాక్ లాక్ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ పోస్టుల నియామకాలు చేపట్టడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు తక్షణమే ఎస్సీ ఎస్టీ బ్లాక్ లాక్ పోస్టులను విడుదల చేసి నిరుద్యోగ యువతను ఆదుకోవాలన్నారు. విద్య ఆరోగ్యం ఉద్యోగం ప్రతి మనిషికి అవసరమన్నారు. రాజకీయంగా జిల్లాల వారీగా ప్రాంతాలవారీగా పక్షపాతం చూపించడం సరి కాదన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్ష కార్యదర్శులు డి.ప్రదీప్ సిహెచ్.శివ నాగేంద్ర, నగర నాయకులు నాగార్జున, నరేష్, తిమ్మప్ప, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పుష్పగిరి రాతి గోడపై కళాత్మకం గజేంద్ర మోక్ష కొట్టే శిల్పం

విశాలాంధ్ర-వల్లూరు: మండలంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణ కాశి పంచ నది క్షేత్రం పుష్పగిరి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ గోడపై గజేంద్ర మోక్షాన్ని తెలిపే కొట్టే శిల్పం కళాత్మకమైందని రచయిత చరిత్రకారుడు బొమ్మ శెట్టి రమేష్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ శ్రీ పోతన భాగవతంలో పరీక్షితుడు అనే మహారాజుకు శుక్రా మహర్షి గజేంద్రమోక్షం కథను చెప్పడాన్ని తెలిపారు దేవులుడు అనే ముని శాపం వల్ల గందరగోడు ముసలి అవతారం పొంది తర్వాత శివుని కరణతో గంధర్వ రూపాన్ని పొందడాన్ని చెప్పారు. ఇంద్రగ్నేమనుడు అనే రాజు అగస్త్య మహర్షిని ఉదాసీనంగా చూసిన కారణంగా ఏనుగు జన్మమెత్తి అనేక బాధలు పొందాడని వివరించారు. ఈ కోడియా శిల్పంలో గరుత్మంతుడు కాళ్ళను వంచి కుడి చేతిని కుడి కాలుపై ఎడమ చేతిని ఎడమ కాలపై పెట్టుకుని ఉండగా శ్రీ మహా విష్ణువు గరుత్మంతుని భుజస్కందాలపై ఆసీనులైనట్లు తెలిపారు.

బీసీలకు 50శాతం కోటా కేటాయించాలి

విశాలాంధ్ర-వేంపల్లి: స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 50శాతం కోట కేటాయించాలని జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ జాతీయ అధ్యక్షులు వారు మల్లికార్జున డిమాండ్ చేశారు. కడప నగరంలో ఆదివారం బీసీ ఫ్రంట్ అధ్యక్షుడు గూడూరు రామచంద్ర అధ్యక్షతన పులివెందుల నియోజకవర్గ మండల లీడర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అవ్వారు మల్లికార్జున మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కచ్చితంగా 50శాతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో కేవలం బీసీలను ఓటు బ్యాంకుగా తప్ప రాజకీయ పదవులకు దూరంగా ఉంచుతున్నారన్నారు. బీసీలకు కేవలము పథకాలు మాత్రమే ఇచ్చి పదవులు మాత్రం అగ్రవర్ణాలు తీసుకుంటున్నారని ప్రభుత్వంలో అగ్రవర్ణాలదే ఆధిపత్య పోరు నడుస్తుందని బీసీలపై కపట ప్రేమ చూపుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి బీసీ కుల గణన చేసి బీసీల వాటాను బీసీలకు కేటాయించాలని కోరారు బీసీ ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు గూడూరు రామచంద్ర మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బీసీలను నిలబెడతామన్నారు ప్రభుత్వం కచ్చితంగా 50% వాటాను ఇవ్వాలని డిమాండ్ చేశారు జిల్లాలో బీసీల చైతన్య కార్యక్రమాలను చేసే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నామని బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు అందులో భాగంగా బీసీ చైతన్య యాత్రను జిల్లా వ్యాప్తంగా రూపొందించనున్నట్లు రామచంద్ర తెలపారు. కార్యక్రమంలో పులివెందల నియోజకవర్గ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భక్తాంజనేయులు జి రామకృష్ణ గురు బీసీ గంగలు, ప్రతాపరెడ్డి బిసి, ఎస్సి, ఎస్టి నాయకులు పాల్గొన్నారు.

'జగన్మోహన్ రెడ్డికి నేను ఛాలెంజ్ విసురుతున్నా'

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: నకిలీ మద్యంలో మేము భాగస్వామ్యం అయి ఉంటే ఆ దేవుడే మమ్మల్ని చూసుకుంటాడు. మీరు తప్పులు చేసి మీరు చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకే మాపై ఆరోపణలు చేస్తున్నారు. ఏ రోజైనా, ఏ విషయంలోనైనా మా పార్టీలో ఉన్న నాయకులు చిన్న తప్పు చేసినా మా ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటారు. మొలకలచెరువు ఘటనలో కూడా రాష్ట్ర ఎక్సైజ్ చట్ట పరిధిలో ఎవరు తప్పు చేసినా వారిని తీసుకొచ్చి శిక్షిస్తాం.ఇందులో భాగంగానే టాస్క్ ఫోర్స్ పని చేస్తోంది. ఇందులో తప్పు చేసిన వారందరినీ విచారించి జైలుకు పంపడం జరిగింది. మీ ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితులు లేవనెత్తి ఉండి ఉంటే మీరు ఇలా చేసి ఉంటారా ఆరోజు ఒక దళిత డ్రైవర్ ను చంపిన ఎమ్మెల్సీని ఈరోజు మీ వెంట పెట్టుకుని తిప్పలేదా ఆరోజు అతని పై ఏమైనా చర్యలు తీసుకున్నారా? నెల్లూరు జిల్లాలో ఒక మహిళా శాసన సభ్యురాలిని, ఒక మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే అసభ్యకరంగా మాట్లాడిన ఘటన ను రాష్ట్రం తోపాటు భారతదేశ వ్యాప్తంగా వ్యతిరేకిస్తే ఘటన జరిగిన ఒక నెలకే వాళ్ళ ఇంటికి వెళ్లి ఆయనతో విందు చేసుకొని వెళ్తావా మీ దగ్గర రౌడీలను, ఖూనీ కోరులను, మాఫియా ను పెట్టుకుని మీరు తప్పులు చేసేది. మేము చిత్తశుద్ధితో పనిచేస్తూ ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నాం. సర్పంచ్ స్థాయి నుంచి మాజీ ముఖ్యమంత్రి స్థాయి నాయకుడు వరకు ఎప్పుడో పాత ఫోటోలు పెట్టి ట్యాగులు చేస్తూ సోషల్ మీడియాలో మాపై పోస్టులు పెడుతున్నారు.మద్యం స్కాము కు సంబంధించిన డబ్బు మేము వాడిన, మా అకౌంట్ లోకి జమ అయిన, మేము తప్పు చేసినామని తెలిసినా కూడా దేనికైనా సిద్ధం.మీరు మంచివాల్లు అయితే రేపు రాబోయే కాలంలో కోర్టులలో మీకు ఎదురు దెబ్బ తగులుతుందో లేదో మీరే ఆత్మ విమర్శ చేసుకోండి. తప్పు చేసేది మీరు నెట్టేది వేరే వారి పైనా లిక్కర్, రెవెన్యూ, ఇసుక, మైన్, ప్రతి ఒక్క రంగంలో మీ పాత్ర ఉంది.మేము తప్పు చేసి ఉంటే మా ప్రభుత్వం పెట్టుకొని మేము ఆదిలోనే అంచి వేసే వారిమి కదా పత్రికలకు, అధికారులకు అందరికీ మేము స్వేచ్ఛను ఇచ్చాం.ఎవరైతే ఈ లిక్కర్ స్కామ్ లో తప్పు చేశారో వారికి శిక్ష పడేలా చేస్తున్నామే తప్పా ఎక్కడ ఎవరి ప్రమేయం లేదు. వైసిపి నాయకులు ఇప్పటికైనా మేల్కోవాలి. మెడికల్ కాలేజీల పైన కోటి సంతకాలు అంట.అయ్యా మీరు కోటి సంతకాలు పెట్టించాలంటే మీకు ఎలక్షన్లో వచ్చిన ఓట్లే కోటి ఉన్నాయి.మీరు ఎన్ని సంతకాలు పెట్టిస్తారని నేను అడుగుతున్నా.జగన్మోహన్ రెడ్డి, ఆయన్ను, ఆయన పార్టీని ప్రజలు ఎక్కడ మరిచిపోతారో అనే భ్రమలో నేడు ఏదో ఒక కార్యక్రమం పెట్టుకుంటుకొని ప్రజల్లోకి వస్తున్నారు.

కడప రేణిగుంట గ్రీన్ ఫీల్డ్ హైవేలో కదిలిక

- సిద్ధవటం మండలంలో పర్యటించిన అధికారులు
- కూటమి ప్రభుత్వంలో గ్రీన్ ఫీల్డ్ హైవేపై కదిలిక

విశాలాంధ్ర-సిద్ధవటం: గత నాలుగేళ్లగా నిలిచిపోయిన కడప, రేణిగుంట గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రాజెక్టు కదలిక ప్రారంభమైంది రాష్ట్రంలో కుటుంబ ప్రభుత్వం ఏర్పడ్డాక రహదారుల మహర్దశ కడప , రేణిగుంట గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రారంభ దిశలు మొదలు కావడంతో మండల వాసులకు చెప్పలేని ఆనందం మొదలై మండల అభివృద్ధికి గ్రీన్ ఫీల్డ్ హైవే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మండలవాసులు తెలిపారు మండలంలోని గ్రామ శివారులోని జేఎంజే కాలేజ్ సమీపం నుండి కడప రేణిగుంట, గ్రీన్ ఫీల్డ్, హైవే రోడ్డుకు పాతిన హద్దులలో ఆదివారం కనుములోపల్లి, భాకరాపేట, మిట్టపల్లి మాధవరం గ్రామాల అటవీ ప్రాంతాలలో టిడిపి పార్టీ జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి (వాసు) గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు పరిశీలించి ఈ కీలక ప్రాజెక్టుకు కేంద్ర వన్యమృగ సంరక్షణ బోర్డు ఎట్టకేలకు ఆమోదముద్ర వేయడంతో 3,1 50 కోట్ల వ్యయంతో రెండు దశలుగా చేపట్ట బోయ ఈ ప్రాజెక్టులో మొదటి దశకు ఇప్పటికే అటవీ శాఖ అనుమతులు లభించాయి రెండో దశకు తాజాగా వన్యమృగ సంరక్షణ బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అధికారులు పర్యటించారు. గ్రీన్ ఫీల్డ్ హైవే సమస్యలపై రైతులకు ఏమైనా ఇబ్బంది కరంగా ఉంటే తెలపాలని రైతులను ఉద్దేశించి టిడిపి అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. చేనేత కార్మికులు ఆయనకు ఘనంగా సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనేత, జింక శ్రీనివాసులు పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉక్కడాల శివ, జొన్నాదుల శివ రైతులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ నుండి వచ్చిన మహిళ కానిస్టేబుల్ సాలమ్మ అవగాహన కల్పించారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ యోగివేమన యూనివర్సిటీ అనుబంధ సంస్థ అయిన శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ స్పెషల్ క్యాంప్ లో భాగంగా ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ , కరస్పాండెంట్ అయిన మాధవ రెడ్డి, ఎస్.కె వల్లి ల వారి పర్యవేక్షణలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అయిన గూడూరు కిరణ్ మరియు కళాశాల సిబ్బంది , విద్యార్థులు అందరూ పాల్గొని సైబర్ క్రైమ్ పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది సైబర్ నేరగాళ్లు ప్రజలకు వివిధ బ్యాంకుల లోగోలను వాట్సాప్ చేస్తూ వివరాలు అడుగుతున్నారని అలాంటి వారి పట్ల అపరిమితంగా ఉండాలని అన్నారు. అలాగే సెల్ ఫోన్లో ఎలాంటి లింక్స్ వచ్చిన ఓపెన్ చేయరాదని ఆన్ లైన్ లైన్, యాప్ తీసుకోరాదని ఆన్ లైన్,రుణయాప్ ఉచ్చులో పడి మోసపోరాదని అవగాహన కల్పించారు. ప్రజలు ఒకవేళ సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే యువత మత్తు పదార్థాలైన గంజాయి డ్రగ్స్ మద్యానికి దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం మధ్యాహ్నం సమయంలో విద్యార్థిని విద్యార్థులకు మంచి భోజన సదుపాయాన్ని కల్పించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కామర్స్ లెక్చరర్ జగన్ , మ్యాథ్స్ లెక్చరర్ శారద, కెమిస్ట్రీ లెక్చరర్ హరిబాబు, బాటని లెక్చరర్ బాల సుబ్బయ్య, కళాశాల సిబ్బంది, పోలీస్ వారి సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్ జనసేన పార్టీ కువైట్ మద్దతుదారులకు చిరు సన్మానం

విశాలాంధ్ర-వీరబల్లి: సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న గల్ఫ్ జనసేన పార్టీ కువైట్ కార్యవర్గానికి వెన్నుదండుగా ఎన్నో సంవత్సరాల నుండి ప్రయాణం సాగిస్తూ పార్టీ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొంటూ ఎటువంటి ఆర్థిక సహాయం కావాలన్న ముందుండే చీర్ల మల్లికార్జునకి, చల్లా మల్లికార్జున రెడ్డి కి గల్ఫ్ జనసేన జాతీయ కన్వీనర్ శ్రీ కంచన శ్రీకాంత్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యుల సమక్షంలో సన్మానించడం జరిగింది.అలాగే కువైట్ లో సేవకు మారుపేరుగా ముందుండే జనసేన పార్టీ బలోపేతం కోసం మరింత పటిష్టం గా ముందుకు సాగుతూ మరెంతో మంది జనసేన పార్టీ మద్దతుదారులను కలుపుకుని గల్ఫ్ దేశంలో మేము జనసేనికులం ఉన్నాము అంటూ ఒక భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నాము అని కంచన శ్రీకాంత్ తెలిపారు. కార్యక్రమంలో గల్ఫ్ జనసేన పార్టీ కువైట్ కో-కన్వీనర్లు దండు చంద్రశేఖర్,షేక్ అలి షేక్ , జిగిలి ఓబులేసు,కోలా మురళి యూత్ నాయకులు అల్లం ప్రేమ్ రాయల్, కొమ్మినేని బాలాజీ, మొగిలుశెట్టి మనోహర్,రెడ్డిచర్ల ఆంజనేయులు,పసుపులేటి రాజేష్, అప్పిన చిరంజీవి,బాషా,తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో ఎస్ఐ అనిల్ కుమార్ వాహన తనిఖీలు

విశాలాంధ్ర-లింగాల: లింగాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఎస్ఐ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ప్రతి వాహనదారుడు లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇన్సూరెన్స్ తదితర పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. నియమాలు పాటించకుండా ప్రయాణిస్తున్న వారిపై చలానాలు విధించి హెచ్చరికలు జారీ చేశారు. ఎస్ఐ అనిల్‌కుమార్ మాట్లాడుతూ "ట్రాఫిక్ నియమాలు మన ప్రాణాలకు కవచం. వాటిని నిర్లక్ష్యం చేయడం అంటే ప్రమాదాన్ని ఆహ్వానించడమే" అని హెచ్చరించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దు అని హెల్మెట్ సీటుబెల్ట్ తప్పనిసరి అని, డ్రైవర్లు డ్రెస్ కోడ్, యూనిఫాం పాటించాలి, మైనర్లు వాహనం నడపడం నేరం తల్లిదండ్రులు వాహనం అందించినా చర్యలు తప్పవు అని ఎస్ఐ అన్నారు.తనిఖీల సమయంలో పత్రాలు లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు మాత్రమే కాకుండా, హెల్మెట్ లేకుండా వచ్చిన యువతకు జరిమానాలు విధించి రోడ్డు భద్రతపై ప్రత్యేక కౌన్సిలింగ్ అందించారు. నిర్లక్ష్య ప్రవర్తన వల్ల తమకే కాకుండా అన్య ప్రయాణికులకు కూడా ప్రమాదం కలుగుతుందని గుర్తు చేశారు. గమ్యానికి సురక్షితంగా చేరుకోవడమే నిజమైన గెలుపు. నియమాలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఎస్ఐ అనిల్‌కుమార్ స్పష్టం చేశారు.

వివాహ మహోత్సవానికి హాజరైన చమర్తి

విశాలాంధ్ర-సిద్ధవటం: సిద్ధవటం మండలం తెలుగు యువత నాయకులు పవన్ కుమార్ ఆహ్వానం మేరకు నేడు ఆదివారం వారి స్వగృహం నందు జరుగుతున్న పసుపు పచ్చని పెళ్లి పందిరిలో నూతన జంట మూడు ముళ్ళ బంధంతో ఒకటవుతున్న భవనాసి వారి సరస్వతి (వైశాలి) వరుడు వంశీ నాయక్ వివాహ కల్యాణ మహోత్సవమునకు హాజరై వారిరువుని పసుపుపచ్చని అక్షింతలు వేసి ఆశీర్వదించి దీవించిన రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం టిడిపి అధ్యక్షుడు శనివారపు మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్, దశరథ నాయుడు, సిద్ధవటం యువ నాయకులు రాజనాయుడు, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు నాగ ముని రెడ్డి, ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి, భాకరాపేట సర్పంచ్ ప్రతాప్ నాయుడు, శ్రీనివాసులు నాయుడు, చెంచయ్య నాయుడు, కుప్పాల వెంకటసుబ్బయ్య, మురళి నాయుడు, అయ్యప్ప నాయుడు, నాగభూషణం నాయుడు,పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నేడు కన్నెలూరులో సంతకాల సేకరణ

విశాలాంధ్ర-మైలవరం: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణని వ్యతిరేకిస్తూ ఎస్సార్సీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమము కన్నెలూరు గ్రామంలో ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు వైసీపీ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైసీపీ అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొంటారని కావున సోమవారం మధ్యాహ్నం గంటలకు జమ్మలమడుగు పట్టణములోని కన్నెలూరు గ్రామములోని శివాలయం దగ్గర జరిగే "రచ్చబండ" కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్చందంగా పాల్గొని విజయవంతం చేయవలసినదిగా కోరారు.

ప్రజాభిప్రాయం ప్రకారం.. భక్తుల నిర్ణయాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో నూతన మఠాధిపతిగా ప్రజా అభిప్రాయంలో కందిమల్లయ్య పల్లె పురప్రజల భక్తుల నిర్ణయాలు బట్టి బ్రహ్మంగారి ఆలయానికి నూతన మఠాధిపతులుగా నియామకం కొరకు ఈనెల 28 న ఉదయం 11 గంటలకు శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం ప్రాంగణంలో గౌరవ ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్ వారు నియమించిన అధికారి నేతృత్వంలో అదే సంప్రదాయానికి చెందిన మఠాధిపతులు మరియు పై మఠం శిష్యులతో సమావేశం నిర్వహించి వారి వారి సలహాలు తీసుకొనుటకు నిర్ణయించడం అయినది. కావున సంబంధిత మఠాధిపతులు, పై మఠం శిష్యులు, ఆశావహులు హాజరై వారి సలహాలు , సూచనలు ఆధారాలతో సహా లిఖితంగా , మౌఖికంగా క్లుప్తంగా తెలియజేయగలరని కోరడమైనది.

చీఫ్ జస్టిస్‌పై దాడి చేసిన లాయర్ పై శిక్షించాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడికి నిరసనగా బ్రహ్మంగారిమఠంలోని స్థానిక బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేయడం జరిగింది. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రభాకర్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి సర్కార్ భారత రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తూ అనేక రకమైన దళితులపై దాడులు చేస్తుందని అంతేకాకుండా సనాతన ధర్మం పేరుతో ప్రజల్లో హింసాకాండను ప్రేరేపిస్తూ మతాల పేరుతో ప్రజలను రెచ్చగొడుతూ దాడులకు పాల్పడుతుందని నేడు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడిని ప్రతి భారతీయుడు ఖండించాలని, చీఫ్ జస్టిస్‌పై జరిగిన దాడి సుప్రీంకోర్టుపై, భారత రాజ్యాంగంపై ప్రజాస్వామ్యంపై, కోట్లాది దళిత బహుజనులపై జరిగిన దాడిగా చూడాలని. చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన ప్రధాన నిందితుడు రాకేష్ కిషోర్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నాగిపోగు రాజన్న, ఓబన్న, చంటి, నడిపెన్న, రాజశేఖర్, లక్ష్మయ్య ఏఐవైఎఫ్ ఏరియా నాయకులు సుజన్ కుమార్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లిలోని పులివెందుల రోడ్డులో ఉన్న దారుల్ ఉలూమ్ రహమానియ మసీదు ఆవరణంలో చేపట్టిన ఉచిత గుండె వైద్య శిబిరానికి రోగుల నుండి విశేష స్పందన లభించినట్లు మదరాసా ప్రతినిధులు తెలిపారు. ఆదివారం చెన్నైకు చెందిన అక్సిమెండ్ హాస్పిటల్ సహకారంతో దారుల్ ఉలూమ్ రహమానియ మదరాసా ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దీంతో అక్సిమెండ్ హాస్పిటల్‌కు చెందిన గుండె వైద్యులు ఆయాజ్ అక్బర్, సామా అక్బర్‌లు రోగులకు వైద్య పరీక్షలు చేపట్టారు. అవసరమైన వారికి మందులు కూడ ఉచితంగా పంపిణీ చేశారు. ఉదయం 9 గంటల నుండి 4 గంటల వరకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి దాదావు 250మంది రోగులు వచ్చి పరీక్షలు చేయించుకున్నట్లు మదరాసా ప్రతినిధులు తెలిపారు. రక్త పరీక్షలు, బిపి పరీక్షలతో పాటు ఇసిజి, ఎకో పరీక్షలు కూడ చేపట్టారు. కార్యక్రమంలో అక్సిమెండ్ హాస్పిటల్ సిబ్బంది, మదరాసా కమిటీ ప్రతినిధులు, మదరసా విద్యార్థులు పాల్గొన్నారు.

అభినందనలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: గతంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాలు, పాఠశాలల వద్ద 21 సిమెంట్ బెంచీలు వేయించిన ఎస్టీయు జిల్లాఅదనపు ప్రధాన కార్యదర్శి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎస్.వి.సత్యనారాయణ ఆదివారం సామాజిక సేవలో భాగంగా కలసపాడులోని అభయాంజనేయ స్వామి గుడివద్ద, శ్రీ శ్రీ శ్రీ అంకాలమ్మ గుడి వద్ద, తాటిచెర్ల మోటు శ్రీలక్ష్మీ నరసింహస్వామి గుడి వద్ద సుమారుగా 61000/-రూపాయల ఖర్చుతో 15 సిమెంట్ బెంచీలు వేయించినందులకు సత్యనారాయణకి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కామిశెట్టి సుదర్శన్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గొంట్ల రామాంజనేయులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతమరియు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, ఎస్టీయు పోరుమామిళ్ల మండల శాఖ అధ్యక్షుడు కె. పుల్లయ్య, అభినందనలు తెలియజేస్తు,భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేసే లాగున దేవుడు మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు.

ఘనంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతజయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-సంబేపల్లె: రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ ద్వారా దేశభక్తిని పెంపొందించి సమాజంలో మార్పు తీసుకొస్తున్నారని వక్త బండి బాలాజీ పేర్కొన్నారు. విజయదశమి ఉత్సవం సందర్భంగా ఆదివారం నారాయణరెడ్డిపల్లి గ్రామం మంచాలమ్మ దేవస్థానం వద్ద ఘనంగా నిర్వహించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు దేశ వ్యాప్తంగా విస్తృత స్థాయిలో నిర్వహిస్తున్నారు. గ్రామీణ ఖండ కార్యవాహ మధుసూదన్, గజేంద్ర నాయుడు, ఆంజనేయులు, రెడ్డన్న, స్వయం సేవకులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే..

విశాలాంధ్ర-మైదుకూరు: మైదుకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపీ రవీంద్ర మీడియా సమావేశం మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రఘురాం రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన ఏపీ రవీంద్ర.డ్రైనేజీ పైన ఎన్టీఆర్ విగ్రహం కట్టడం వల్ల కలిగే ఇబ్బంది ఏమీ లేదు ప్రార్థన ఆలయాలు కూడా కట్టిన సందర్భాలు ఉన్నాయి.విగ్రహం పెట్టిన ప్రాంతంలో దుర్గంధం ఉన్న ప్రాంతాన్ని క్లీన్ చేసి కొంత ప్రభుత్వ స్థలాన్ని తీసుకొని విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది.మీరు ఇన్ని సంవత్సరాలు టిడిపిలో ఉండి కూడా ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదు. మీకు రాని ఆలోచన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు వచ్చిందని మీరు పెటలేకపోయారని బాధ పడుతున్నారు. మైదుకూరులో బలిజ సామాజిక వర్గం ఎన్నో ఏళ్ళు గా మీ వైపు ఉండేది.మీరు శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం ఎందుకు పెట్టలేకపోయారు. అందరి నాయకుల విగ్రహాలను మైదుకూరులో మేము ఏర్పాటు చేశాము మైదుకూరు మున్సిపాలిటీలో మీరు పగలు వస్తే జాతీయ విగ్రహం రాత్రి వస్తే లైటింగ్ సిస్టం కనబడుతోంది. అందుకే మీరు మున్సిపాలిటీపై మాట్లాడుతున్నారు సుధాకర్ యాదవ్ చేస్తున్న అభివృద్ధికి భయపడి మీరు మైదుకూరు మున్సిపాలిటీలో తెలుగుదేశం పార్టీ ఎదుగుదల చూసి ఓర్వలేకపోతున్నారు.మార్కెట్ సర్కిల్లో కాలువ పొంగి నీరు పారడం వాస్తవమే మేము చెరువుకు నీటిని నింపడం వల్ల పైనుంచి వచ్చే ప్రవాహానికి అలుగు పారింది.మార్కెట్ సర్కిల్లో పూడిక పేరుకుపోయి నీరు రోడ్లపై పారింది. మా ఎమ్మెల్యే చొరవచూపి వెంటనే సమస్యను పరిష్కారం చేశారు.

శాంతి భద్రతల పరిరక్షణ కోసం..

విశాలాంధ్ర-కడప: జిల్లాలో ప్రజల భద్రతకు 'విజిబుల్ పోలీసింగ్'జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు పోలీసులు 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ, నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నారు. వాహనాల తనిఖీలు: అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు. సైబర్ నేరాలపై అవగాహన: ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోవద్దని సూచిస్తున్నారు. రహదారి భద్రత నిబంధనలు: రహదారి భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు. నియమ ఉల్లంఘనలపై కఠిన చర్యలు: సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అలాగే, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు. విజిబుల్ పోలీసింగ్ ద్వారా పోలీసులు ప్రజల మధ్య ఉంటూ వారికి రక్షణ కల్పిస్తున్నారు. ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.

ప్రియురాలు చనిపోయిందని యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-సంబేపల్లె: రెండు అక్షరాల ప్రేమ, పేగు బంధం కన్నా ప్రేమ బంధమే. గొప్పదంటుంది. యువత ప్రేమ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయడం లేదు. ప్రేమ ముందు కన్న ప్రేమ గుర్తుకు రాదు. 22 ఏళ్ల పెంచి చదివించి ప్రయోజకుడుని చేశారు. హైదరాబాదులో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడని సంతోషించారు. ఇంతలో కొడుకు ప్రేమించిన అమ్మాయి ఏమైందో తెలియదు ఇటీవల చనిపోయింది ప్రియురాలు చనిపోయిందని ఇంటికి వచ్చిన కొడుకు మనస్తాపానికి గురయ్యాడు. ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కన్న కొడుకు మృతదేహాన్ని చూసి ఆ తల్లిదండ్రుల హృదయం తరుక్కుపోయింది. తాము ఎవరికోసం బతకాలంటూ కన్నీటి పర్యంతమయ్యారు. వారి ఆర్తనాదాలు అందరిని కంటతడి పెట్టించిన సంఘటన సంబేపల్లె మండలం దేవపట్ల గ్రామం ఆవుల వాండ్ల పల్లెలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు సంబేపల్లె మండలం దేవపట్ల గ్రామం ఆవులవాండ్లపల్లెకు చెందిన బాదుల్లా భాష, తోటి సల్మా దంపతులకు చెందిన కుమారుడు షేక్ ఫరూక్ (22) హైదరాబాదులో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. గత నాలుగేళ్లుగా హైదరాబాదులో ఉంటూ ఉద్యోగం చేస్తూ అక్కడ ఒక యువతి ప్రేమించినట్లు తెలిపారు. ఆమెకు ఏమైందో తెలియదు ఇటీవల ఆమె కొద్దిరోజుల క్రితం మృతి చెందినట్లు తెలియజేశారు. దీంతో మనస్తాపానికి గురైన ఫరూక్ ఇంటికి వచ్చాడని తెలిపారు. గత పది రోజులుగా ఇంటి దగ్గరే ఉంటున్నాడు. ఆదివారం తల్లి తండ్రి పొలం పనుల కోసం పొలం వద్దకు వెళ్ళిన సమయంలో ఇంటిలో ఎవరూ లేని సమయం చూసి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఒక్కగా నొక్క కొడుకు మృతి చెందడంతో ఆ ఇంటి దీపం పారిపోయింది. ఇంటికి వచ్చి చూసేసరికి మృతి చెంది ఉండడంతో తాము ఎవరికోసం బతకాలంటూ బోరుమని విలపించారు. విషయం తెలుసుకున్న ఏఎస్ఐ బాదుల్లా సంఘటన స్థలానికి చేరుకొని మృతికి గల కారణాలపై ఆరా తీశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు తెలియజేశారు.

క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు: స్కేటింగ్ అధికారి

విశాలాంధ్ర-రాజంపేట: విద్యార్థులు చదువు తోపాటు క్రీడల్లో రాణించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని స్కేటింగ్ అధికారి ఇజ్రాయిల్ అన్నారు. ఆదివారం కడప నగ రంలో జిల్లాస్థాయి స్కేటింగ్ పోటీ నిర్వహి ంచారు. ఈ పోటీలలో రాజంపేట పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల చిన్నారులు జిల్లాస్థాయి పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. చిన్న వయసులోనే స్కేటింగ్ పట్ల ఉన్నటు వంటి మక్కువతో భువనేశ్వర్ గోల్డ్ మెడల్ సాధించగా, భవ్య, తేజ సాయి, మను, మనస్విత, సిల్వర్, జమాల్ వల్లి, బ్రౌజ్ బహుమతులు సాధించినట్లు స్కేటింగ్ మాస్టర్ వినోద్ తెలిపారు. ఈ సందర్భంగా స్కేటింగ్ మాస్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ గతంలో నగరాలలో ఉన్నటువంటి స్కేటింగ్ నేడు పట్టణాల్లో కూడా నేర్చుకునేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బంధువులు లేని మృతదేహానికి దైవ సేవగా అంత్యక్రియలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్‌లో కంభం సురేష్ అనే వ్యక్తి రైల్ ప్రమాదంలో మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరూ రాకపోవడంతో పోలీస్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్‌ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఆదివారం నాడు హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మెన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుస్సేన్, ట్రెజరర్ భార్గవ్ సాయి, నవీన్, బాల మురళీ, బ్రహ్మయ్య, కృప అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు మైఖేల్ బాబులకు కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయంలోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే 82972 53484, 91822 44150 అనే నంబర్లకు సంప్రదించాలని కోరారు.

ఓటు చోరీ కార్యక్రమం నిర్వహించిన ఇర్ఫాన్ బాష

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మండలంలోని బొజ్జావారిపల్లెలో ఓటు చోరీని అరికట్టాలని ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాష సంతకాలు సేకరించారు. ఓటర్ల హక్కుల పరిరక్షణకై ప్రతి ఇంటి వద్ద అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలు పార్టీకి చేరుస్తానని హామీ ఇచ్చారు. ప్రజల స్వరం వినిపించని పాలన ఇదే అని, ప్రజాస్వామ్య విలువల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని భరోసా ఇచ్చారు. స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొని సంతకాల సేకరణలో భాగస్వాములయ్యారు. మధ్య తరగతి, బడుగు, బలహీన వర్గాల సమస్యలు కేంద్ర నిర్లక్ష్య కారణమని ఆరోపించారు. రాహుల్ గాంధీ, షర్మిల రెడ్డి పిలుపుతో కాంగ్రెస్ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు గోసంగి సుబ్బారెడ్డి, డీసీసీ సెక్రటరీ అప్పపోగుల ఎల్లయ్య, గౌస్, ఖలందర్, రమణారెడ్డి పాల్గొన్నారు.

వెంకటశేష శాస్త్రి విగ్రహ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని వైఎంఆర్ కాలనీ మున్సిపల్ పార్క్ నందు శ్రీ శివభారతి విద్యా పీఠము నిర్వాహకులు వారి ఆధ్వర్యంలో గ్రంధకర్త, మహాకవి, శతావధాని "శ్రీ శివభారతము" మహా కావ్యము గ్రంధ రచయిత శ్రీ డాక్టర్ గడియారం వెంకటశేష శాస్త్రీ విగ్రహాన్ని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, శివభారతి విద్యా పీఠము చైర్మెన్ గడియారం నాగేశ్వర శర్మ, సెక్రటరీ గడియారం వెంకటశేష శర్మ, ప్రాసమణి బిరుదాంకితులు అన్నదాత సుబ్రమణ్య శర్మ, ఉపాధ్యాయుల సంఘం నాయకులు ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి, ప్రముఖ వాణిజ్య వేత్త క్ష కామరాజు దండపాణి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మారేళ్ల మల్లికార్జున, జమ్మలమడుగు గడియారం సాహితీ పీఠం అధ్యక్షులు డాక్టర్ యం.ఎల్ నారాయణ రెడ్డి, కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

మాజీ మంత్రిని కలిసిన కోడూరు వైసిపి నాయకులు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజకీయ రంగంలో చరిత్ర సృష్టించి పార్టీకి నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు అందించిన విశేష సేవలు ప్రశం సనీయం అని మండల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి కొనియాడారు.ధ్వజారెడ్డి, సర్పంచులు నాయని హరికృష్ణారెడ్డి,ఆర్వీ రమణ, పర్వత విజయ్ కుమార్ రెడ్డి, కంచర్ల రమణారెడ్డి, సుబ్రమణ్యం తదితరులు ఆదివారం తిరుపతిలోని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నివాసానికి వెళ్లి పూలబొకే అందజేసి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.మీకు మేము అండగా ఉంటాం అధైర్యపడవద్దు అని భరోసా ఇచ్చారు. ధ్వజా రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి అలుపెరుగని పోరాటాలు చేస్తూ కార్యకర్తలకు, నాయకులకు అభిమానులకు అండగా నిలబడి దిశానిర్దేశం చేస్తూ కూటమి ఆరాచక శక్తుల అక్రమాలను, అక్రమ కేసులను ఎదుర్కొని ఎదురొడ్డి నిలిచారన్నారు.

ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు నియోజకవర్గంలోని కలికిరి మండలం నగిరిపల్లి గ్రామంలో బిజెపి నాయకులు కార్యకర్తలతో ఆదివారం ఉదయం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి సమావేశం నిర్వహించారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఘన ధాన్య యోజన మరియు ఆత్మ నిర్భంధ పథకం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు సమస్యలపై వచ్చిన అర్జీలను ఆయన స్వీకరించారు.

ఆదిత్య క్యాంపస్ సెలెక్షన్స్‌లో విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి సమీపంలోని పుంగనూరు రోడ్డు నందు గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎకో బ్రెయిన్స్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ సెలెక్షన్స్ లో 18 మంది విద్యార్థులు 3.5 లక్షల వార్షిక వేతనంతో ఎంపికైనట్లు"ఎకో బ్రెయిన్స్" సంస్థ హెచ్ ఆర్ మేనేజర్ హేమంత్ ధ్రువీకరించారు. కళాశాల డైరెక్టర్. డాక్టర్ ఎస్. రామలింగారెడ్డి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులకు మరియు కళాశాలకు గుర్తింపు తీసుకురావాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. పి. రాయుడు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఆఫీసర్, మనోజ్ కుమార్ వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

దీపావళి బంపర్ ఆఫర్లు ప్రకటించిన మౌళి రియల్ ఎస్టేట్

విశాలాంధ్ర-మదనపల్లె: దీపావళి పండుగను పురస్కరించుకొని మదనపల్లెలోని మౌళి రియల్ ఎస్టేట్ సంస్థకొనుగోలుదారుల కోసం ఆకర్షణీయమైన బంపర్ ఆఫర్లనుప్రకటించింది. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు సి. మోహన్ మాట్లాడుతూ, "రాయలసీమలో చారిత్రాత్మక ప్రాధాన్యం కలిగిన మదనపల్లె ఇప్పుడు వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణంగా మారుతోందని, ఇక్కడ రియల్ ఎస్టేట్ రంగం బలంగా ఎదుగుతోందన్నారు. భూముల్లో పెట్టుబడి పెట్టడం భవిష్యత్తుకు మేలైన ఆస్తిగా మారుతుంది" అని తెలిపారు. మదనపల్లెకు అతి చేరువలో అంగల్లు సమీపంలోని టెర్రకోట వద్ద ఈ కొత్త వెంచర్ స్థాపించబడిందని చెప్పారు. ఈ ప్రాంతం ప్రకృతి సౌందర్యానికి ప్రసిద్ధి చెందడంతో పాటు, జిడ్డు కృష్ణమూర్తి స్థాపించిన రిషివ్యాలీ విద్యాసంస్థల సమీపంలో ఉండటం విద్యా వాతావరణానికి ప్రత్యేక గుర్తింపు తెస్తుందని తెలిపారు. వెంచర్ ప్రత్యేకతలు ఈ వెంచర్ పూర్తిగా డిటిసిపి అప్రూవ్డ్ ప్రాజెక్టు అని ఆయన వివరించారు. ఇందులో40 అడుగుల విస్తారమైన రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్, విశాలమైన పార్కులు, పార్కింగ్ సదుపాయం, యువసేన రూమ్ వంటి ఆధునిక వసతులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ వెంచర్ పట్టణ అభివృద్ధి దిశగా మదనపల్లెకు కొత్త ఉత్సాహాన్ని తెస్తోందని ఆయన పేర్కొన్నారు.దీపావళి ఆఫర్లతో ఆకర్షణ దీపావళి సందర్భంగా ప్లాట్ కొనుగోలు చేసే వారికి సంస్థ బంపర్ బహుమతులను ప్రకటించింది. అందులో మొదటి బహుమతి కారు, రెండో బహుమతి బుల్లెట్ బైక్,అలాగే ప్లాట్ కొనుగోలు చేసిన ప్రతి ఒక్కరికి 10 గ్రాముల బంగారు నాణెం బహుమతిగాఅందించబడుతుందని మోహన్ తెలిపారు.అదనంగా, ప్లాట్ కొనుగోలు దారుల కోసం బ్యాంకు లోన్ సౌకర్యం కూడా అందు బాటులో ఉందని పేర్కొన్నారు. ఉద్యోగులు, మధ్యతరగతి కుటుంబాల కోసం ఈ వెంచర్ ప్రత్యేకంగా ఉద్యోగులు మరియు మధ్యతరగతి కుటుంబాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపుదిద్దుకున్నదని ఆయన వివరించారు. తక్కువ పెట్టుబడితో భద్రత కలిగిన సొంత ఇల్లు కలగాలనే ఆశ కలిగిన కుటుంబాలకు ఇది ఒక ఉత్తమ అవకాశం అని పేర్కొన్నారు.ఇప్పటికే ప్రజల నుండి మంచి స్పందన వస్తోందని, అనేక బుకింగ్స్ నమోదైనట్లు తెలిపారు. "మా లక్ష్యం కేవలం ప్లాట్లు అమ్మడం కాదు, ప్రజలకు భద్రతతో కూడిన సొంత ఇల్లు కల్పించడం" అని మోహన్ అన్నారు.

కామ్రేడ్ ఎంఎన్ నాయుడు మరణం కార్మిక ఉద్యమానికి తీరని లోటు

కామ్రేడ్ ఎంఎన్ నాయుడుకి ఘన నివాళి- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి కృష్ణప్ప

విశాలాంధ్ర-మదనపల్లె: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్కామ్రేడ్ ఎంఎన్ నాయుడుకి సిపిఐ ఆధ్వర్యంలో ఘన నివాళి నాయుడు ఆదివారం ఉదయం 10 గంటల ప్రాంతంలో తుది శ్వాస విడిచారు. ఎంఎన్ నాయుడు మరణం పట్ల వారి కుటుంబానికి సిపిఐ నాయకులు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఈ సందర్భంగా సిబిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి కృష్ణప్ప మాట్లాడుతూ కామ్రేడ్ ఎంఎన్ నాయుడు రైల్వే ఉద్యోగి విధులు నిర్వహిస్తూ పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో కార్మిక ఉద్యమంలో చురుకుగా పాల్గొని, మాజీ సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ ఏ.బి. బర్దన్, నేటి సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రెఢ్ డిరాజా, కామ్రేడ్ నారాయణలతో రైల్వే కార్మిక పోరాటంలో పాల్గొని తన ఉద్యోగ విరమణ అనంతరం మదనపల్లి సిపిఐ, ఏఐటీయూసీ కార్మిక ఉద్యమాలలో నిబద్ధతగా చురుకుగా పాల్గొని ఈ ప్రాంతంలో పార్టీ బలోపేతానికి కృషి చేసినటువంటి నాయకులు కామ్రేడ్ ఎంఎన్ నాయుడు అన్నారు. ఎంఎన్ నాయుడు నికార్సైన కమ్యూనిస్టుగా తన జీవితకాలం బ్రతికారని అతని తుది శ్వాస వదిలేవరకు సిపిఐ సభ్యత్వంతోనే కొనసాగారని తన ఏడాది జీతంలో ప్రతి సంవత్సరం లేవి పార్టీ కోసం అందజేసేవారని నిరాడంబర జీవితాన్ని గడుపుతూ నేటికీ కూడా అతను ఎక్కడ పార్టీ కార్యక్రమాలు జరిగిన అతనే స్వయంగా సైకిల్ పై వచ్చి కార్యక్రమాల్లో పాల్గొని వెళ్లే వారిని అన్నారు. ఇలాంటి గొప్ప నైతిక విలువలు కలిగిన కామ్రేడ్ని కోల్పోవడం చాలా బాధాకరమని ఇలాంటి గొప్ప నాయకుల నేటి యువ తరానికి ఆదర్శవంతంగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధిగల శ్రీనివాసులు, సుమిత్రమ్మ, మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి మురళి, నియోజకవర్గ నాయకులు సురేష్ కుమార్, సిపిఐ పట్టణ కార్యదర్శి మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకొని మహిళ మృతి

విశాలాంధ్ర-పీలేరు: కుటుంబ కలహాలతో ఉరి వేసుకొని మహిళా మృతి చెందిన సంఘటన పీలేరు పట్టణంలోని బోయపాలెం వీధిలో ఆదివారం చోటుచేసుకుంది పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి పీలేరు పట్టణంలోని నాసీర్ బాషా భార్య ఖైరునిషా (49)ఆదివారం మధ్యాహ్నం ఆమె స్వగృహంలోనే ఉరి వేసుకుని మృతి చెందిందని తెలిపారు ఇంట్లో ఎవరూ లేని సమయంలో లోపల గడియ పెట్టుకుని ఉరి వేసుకోవడంతో అక్కడే సమీపంలో ఉన్న తన కూతురు తలుపు పగల కొట్టి చూసేసరికి ఉరి వేసుకొని మృతి చెందినట్లు తెలిపారు ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

ట్రెక్కింగ్‌లో మదనపల్లె పోలీసులు

విశాలాంధ్ర- మదనపల్లె : ఆరోగ్యమే మహాభాగ్యం, కాసేపు నడుద్దాం అనే నినాదంతో మదనపల్లె పోలీసులు ఆదివారం ట్రెక్కింగ్ కు శ్రీకారం చుట్టారు. డీఎస్పీ మహేంద్ర ఆధ్వర్యంలో మదనపల్లె పోలీస్ సిబ్బంది ఒక బృందంలా ముందుకు సాగారు.ఈ సందర్భంగా డీఎస్పీ మహేంద్ర మాట్లాడుతూ పోలీసు సేవ కఠినమైనదన్నారు. మన ఆరోగ్యం కాపాడుకోవడం అంటే మన కుటుంబం, సమాజం కోసం బలంగా నిలవడమే నన్నారు. శారీరకంగా ఫిట్‌గా ఉన్నప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఇలాంటి ట్రెక్కింగ్ కార్యక్ర మాలు శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసాన్ని పెంచుతా యన్నారు. ట్రెక్కింగ్ కార్యక్రమాలను తరచూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం మల్లయ్య కొండపైకి చేరుకున్న పోలీస్ సిబ్బంది విజయవంతంగా ట్రెక్కింగ్‌ను పూర్తి చేసుకున్నారు.

దోమల నివారణ చర్యల్లో కార్యదర్శులు విఫలం

విశాలాంధ్ర - పీలేరు : గ్రామాల్లో ప్రబలుతున్న దోమల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టడంలో పంచాయతీ కార్యదర్శులు విఫలమయ్యారని పీలేరు నియోజకవర్గ సమాచార హక్కు చట్టం అధ్యక్షులు మద్దిరాళ్ళ మల్లికార్జున అన్నారు. మండల కేంద్రాలల్లో, పట్టణాలల్లోనే కాకుండా గ్రామాలల్లో కూడా పలుచోట్ల మురుగునీరు పేరుకుపోయి, ఎటు చూసినా మురికి నీటి కాలువలు కంపు కొడుతున్నా, బ్లీచింగ్ పౌడర్ చల్లడం కానీ, పిచికారి చేసిన దాఖలాలు లేవని, గ్రామ పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నా, ఏమాత్రం స్పందన లేదు. ప్రధానంగా ఇటీవల వరుసగా కురుస్తున్న ఓ మోస్తారు వర్షాల కారణంగా జనావాసాల నడుమ నీటినిల్వల ప్రదేశాల్లో దోమలు విజృంభిస్తున్నా, కనీసం స్ప్రేయింగ్ చేయడంలో అధికారులు విఫలమయ్యారు. దీంతో దోమల బెడద రోజు రోజుకు అధికమౌతోంది. దోమల ధాటికి జనం రోగాల బారిన పడుతున్నారు. అంటు రోగాలు ప్రబలక ముందే ఫాగింగ్ చేయాల్సి ఉన్నా, ఫాగింగ్ యంత్రాలు పంచాయతీ కార్యాలయాల స్టోర్ గదులకే పరిమితం చేశారు. పంచాయతీ కార్యదర్శులు ప్రజల సమస్యల పరిష్కారం కోసం గ్రామాలల్లో పర్యటించిన సందర్భాలు గానీ, దాఖలాలు గానీ లేవని అన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర- మదనపల్లె : గుర్తు తెలియని వ్యక్తి స్థానిక చిత్తూరు బస్టాండ్ లో ఆదివారం మృతి చెంది ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు ఒకటో పట్టణ సీఐ మహమ్మద్ రఫీ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సుమారు 48 సంవత్సరాల వయసు ఉన్న వ్యక్తి చిత్తూరు బస్టాండ్ సమీపంలోని ఉషా థియేటర్ వద్ద మృతి చెంది పడి ఉంటాన్ని స్థానికులు గుర్తించి తమకు సమాచారం అందించారన్నారు. మృతదేహం వద్ద ఎలాంటి ఆధారాలు లభించక పోవడంతో మృతుడు ఎవరన్నది తెలియ రాలేదన్నారు. దీంతో మృతదేహాన్ని స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించామని తెలిపారు. మృతునికి సంబంధించిన కుటుంబ సభ్యులు లేదా బంధువులు ఎవరైనా ఉంటే తమను సంప్రదిస్తే మృతదేహాన్ని అప్పగిస్తామని, ఎవరు రాని పక్షంలో మున్సిపాలిటీ సిబ్బంది కి అప్పగించి అంత్యక్రియలు నిర్వహిస్తామన్నారు.

సామాన్యుడి చేతిలో

వజ్రాయుధం సమాచార హక్కు చట్టం

విశాలాంధ్ర - పీలేరు : భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) ప్రకారం సమాచార హక్కు ప్రాథమిక హక్కు అని ఆర్టీఐ కార్యకర్త తుమ్మల ధరణ్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1976లో రాజ్ నారాయణ్ వర్సెస్ ది స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ కేసులో సుప్రీంకోర్టు ఆర్టికల్ 19 ప్రకారం సమాచార హక్కును ప్రాథమిక హక్కుగా పరిగణిస్తామని తీర్పు ఇచ్చింది భారత ప్రజాస్వామ్యంలో ప్రజలే యాజమాన్యులు మరియు ప్రభుత్వం పనితీరు గురించి తెలుసుకొనే హక్కు వారికి ఉందని సుప్రీంకోర్టు పేర్కొంది ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదా రీతనాన్ని,పెంపొందించ డంతో పాటు పాలనా వ్యవహారాల్లో గోప్యతను నివారించి ప్రభుత్వ విధానాలను ప్రజలు తెలుసుకొనేలా రూపొందించిన చట్టమే సమాచార హక్కు (స. హ.) చట్టం దీని ప్రకారం పౌరులు కోరుకున్న సమాచారాన్ని ప్రభుత్వ అధికారుల నుంచి పొందవచ్చు ఇది ప్రభుత్వ పాలనలో బాధ్యతాయుత విధానానికి అవకాశం కల్పిస్తుంది దీన్ని ఉపయోగించుకొని ప్రజలు తమ సమస్యలను పరిష్కరించు కోవడమేకాక అవినీతిని అరికట్టోచ్చు పారదర్శకతను పెంపొందించే విషయంలో ప్రపంచంలోనే అత్యుత్తమమైందిగా మన స.హ. చట్టం పేరుగాంచింది సామాన్యుడి చేతిలో వజ్రాయుధంగా కీర్తి గడించిన ఈ చట్టం మన దేశంలో అక్టోబర్ 12న అమల్లోకి వచ్చిందని దీని ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సహాయ పౌర సమాచార అధికారి,పౌర సమాచారం అధికారి,అప్పిలేట్ అధికారుల పేర్లు వారి ఫోన్ నెంబర్లను ప్రజలకు కనిపించే విధంగా బోర్డు మీద స్పష్టంగా రాసి ఉంచాలని డిమాండ్ చేశారు.

సంక్షిప్త వార్తలు

రోడ్డు ప్రమాద బాధితులకు డీఎస్పీ చేయూత

విశాలాంధ్ర-పులివెందుల: రోడ్డు ప్రమాద బాధితులకు డీఎస్పీ మురళీనాయక్ ఆధ్వర్యంలో చేయూతందించిన సంఘటన వేముల మండలం గొందిపల్లె సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. విధి నిర్వహణలో భాగంగా డీఎస్పీ మురళీనాయక్ వేంపల్లె పోలీస్‌స్టేషన్ రికార్డుల పరిశీలన నిమిత్తం ఆదివారం వేంపల్లెకు వెళ్లారు. తిరిగి పులివెందులకు వస్తున్న సమయంలో గొందిపల్లె వద్ద వాహన ప్రమాదాన్ని గమనించారు. వెంటనే అక్కడ డీఎస్పీ వాహనాన్ని ఆపారు. అక్కడ వైసిపికి చెందిన హాలు గంగాధర్‌రెడ్డి కొంత మందిని గమనించారు. క్షతగాత్రులను వైద్యం కోసం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తలించేందుకు సిబ్బంది ఆదేశించడంతో పాటు అవసరమైన ప్రధమ చికిత్స అందించాలని సూచించారు.

నిరుపయోగంగా గెస్ట్ హౌస్

విశాలాంధ్ర-గాలివీడు: వెలిగల్లు జలాశయం వద్ద సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన గెస్ట్‌హౌస్ వినియోగంలో లేక నిరుపయోగంగా మారింది. బోటింగ్ కు వెళ్లే దారిలో ప్రాజక్ట్ పర్యవేక్షణ కోసం లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన గెస్ట్‌హౌస్ చుట్టూ కంప చెట్లు, పిచ్చిమొక్కలతో బూత్ బంగ్లాను తలపిస్తోంది. దీనిపై అధికారులు దృష్టి కేంద్రీకరించకపోవడతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గెస్ట్‌హౌస్‌ను వినియోగంలోకి తీసుకువచ్చి సద్వినియోగం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-సిద్ధవటం: మండలంలోని మాధవరం, 1 బంగారు పేట గ్రామంలో వెలిసిన గంగాభవాని అమ్మవారికి ఆదివారం పసుపు కుంకుమతో అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు మాడ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ అమ్మవారికి పసుపు కుంకుమతో అలంకరించి పంచామృత అభిషేకాలు నిర్వహించామని కార్యక్రమంలో పాల్గొన్న మహిళా భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించామన్నారు.

కూలీల ముఖచిత్రం తప్పనిసరి

ఏపీవో నరసింహులు

విశాలాంధ్ర-సిద్ధవటం: ప్రతి ఉపాధి హామీ కూలి ముఖచిత్రం ఈ కేవైసీ నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని ఉపాధి హామీ ఏపీవో నరసింహులు తెలిపారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఆదివారం ఉపాధి హామీ కూలీల నమోదు ముఖచిత్ర ఈ కేవైసీ కార్యక్రమంలో ఏపీవో నరసింహులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉపాధి హామీ కూలీల ఈ కేవైసీ ముఖచిత్ర నమోదు వేగవంతంగా జరుగుతుందని ప్రతిరోజు ఉపాధి హామీ పనులుకు వెళ్లే కూలీలకు ముకుచిత్ర అటెండెన్స్ తో పనులు చేసిన దినాలకు నగదు చెల్లింపు జరుగుతుందని ప్రతి ఉపాధి హామీ కూలీలు మీ గ్రామాలలో ఈ కేవైసీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు.

పేగు బంధమే ఆస్తికోసం వేధిస్తోంది.!

- రక్షణ కల్పించాలని ఎస్పీని కోరిన వృద్ధురాలు

విశాలాంధ్ర-రాజంపేట: నవ మాసాలు మోసిన కన్న కొడుకే ఆస్తికోసం మానవతా విలువలు మరిచి సొంత కుటుంబ సభ్యులే వేధింపులకు గురి చేస్తున్నారని, వారి నుంచి ప్రాణహాని కూడా ఉండడంతో రక్షణ కల్పించాలని తిరుపతి జిల్లా, సి.మల్లవరం గ్రామపంచాయతీ, కాలూరు గ్రామానికి చెందిన సుబ్రమ్మ గత నెలలో అన్నమయ్య జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు సుభద్రమ్మ తెలిపారు. ఆదివారం పాత్రికేయులను ఆశ్రయించి ఆమె గోడు వెళ్ళబోసుకున్నారు. ఆమె మాట్లాడుతూ తన భర్త కాళహస్తి లక్ష్మయ్య ఆచారితో కలిసి తాము వ్యవసాయం చేతివృత్తుల ద్వారా సంపాదించుకున్న ఆస్తిపాస్తులను సంపాదించుకుని పెద్ద కుమార్తె లీలావతి, చిన్న కుమారుడు శంకరాచారికి లక్షలాది రూపాయలు ఖర్చు చేసి వివాహం చేశామని తెలిపారు. చిన్న కుమార్తె అనసూయ ప్రేమ వివాహం చేసుకోగా ఆమెకు కూడా ఆస్తిలో భాగం కల్పించి ఇచ్చామని అన్నారు. అయితే చిన్న కుమారుడు శంకరాచారి, పెద్ద కుమార్తె లీలావతి, అల్లుడు వసంత్ కుమార్, చిన్న కుమార్తె అనసూయలు మిగిలిన ఆస్తికోసం వేధింపులకు గురి చేస్తున్నారని విలపించారు. రాజంపేట మండల పరిధిలోని పెద్ద కారంపల్లి పంచాయతీలో అనంతరాజు పురం అగ్రహారం గ్రామ పొలంలో సర్వే నెంబరు 25 లో 5.4 ఎకరాలు, సర్వే నెంబర్ 27/1 లో 1.4 ఎకరాలు తమ స్వయార్జిత సాగుభూమి ఉందని, తమ భూమిని కాజేసేందుకు కొడుకు, కూతురు, కోడలు కోర్టుకు వేసి అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కోర్టులో తమకు అనుకూలంగా తీర్పు వెలువడినప్పటికీ గత నెల 13వ తేదీన తమ పొలంలోకి ప్రవేశించి పెన్సింగ్ తొలగించి దౌర్జన్యానికి ఒడిగట్టారని., తనను, తన పెద్ద కుమారుడిని చంపుతామని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. పోలీసు శాఖ వారు స్పందించి వారి నుంచి తమకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని కోరారు.

బోయకొండమ్మకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల పరిధిలోని జగనన్న కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న శ్రీ బోయకొండమ్మ,ఆలయంలో ఆదివారం అమ్మవారికి, పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రతేక పూజలు నిర్వహించారు. భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

మంత్రి దృష్టికి ముస్లిం మైనార్టీల సమస్యలు

విశాలాంధ్ర-వేంపల్లి: మంత్రి ఫరూఖ్ దృష్టికి ముస్లిం మైనార్టీల సమస్యలు తీసుకెళ్లారు. ఆమేరకు మైనారిటీ రైట్స్ ఫోరం ప్రెసిడెంట్ షేక్.దస్తగిరి, అధికార ప్రతినిధి డా.షేక్ ఇబ్రహీంను మంత్రిని కలిసి మైనారిటీ సబ్సిడీ రుణాలు, ముస్లిం పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, వక్ఫ్ బోర్డ భూముల పరిరక్షణ గురించి, వక్ఫ్ బోర్డు స్థలాల సమస్యలపై చర్చించారు. వేంపల్లె ఉర్దూ కళాశాలకు సంబంధించిన విద్యార్థినుల ప్రొటెక్షన్, కళాశాల డెవల ప్మెంట్ అంశాలపై ప్రస్తావించారు. ముఖ్యంగా కడప టౌనులో అమీన్ పీర్ దర్గా (పెద్ద దర్గా) వక్ఫ్ బోర్డు పరిధిలో ఉంది. కావున అమీన్ పీర్ దర్గాకు సంబంధించిన ఏ ఉత్సవమైన వక్ఫ్ బోర్డు అనుమతితో జరగాలి. ఇదివరకు ఇతరులు వక్ఫ్ బోర్డు అనుమతి లేకుండా ఇష్టానుసారంగా పెద్ద దర్గా ఉరుసు ఉత్సవాన్ని నిర్వహించి అందినంతా దోచుకుతిన్నారు. కావున వక్ఫ్ బోర్డు అధీనంలో ఉన్న పెద్ద దర్గా (అమీన్ పీర్ దర్గా) ఉరుసు ఉత్సవాలు బహిరంగా టెండర్లు నిర్వహించి, బహిరంగంగా టెండరు అనుమతి పొందినవారికి అనుమతి ఇచ్చి, వక్ఫ్ బోర్డు ఆదాయాన్ని పెంచండని మైనారిటీ రైట్స్ ఫోరం అధ్యక్షుడు షేక్. దస్తగిరి, అధికార ప్రతినిధి డా.షేక్ ఇబ్రహీం, ఆంధ్రప్రదేశ్ ముస్లిం ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి జాకీర్ మౌలానా, ఆళ్లగడ్డ ముస్లిం˝స్వీనర్ బీరువాల బాషా, మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అశ్రఫ్ అలీఖాన్, సల్ఫియా ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ జనరల్ సెక్రటరీ సయ్యద్ అన్వర్, అల్ ఇండియా ముస్లిం సేవా సమితి చాంద్ బాష, మైనారిటీ వెల్ఫేర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం, అడ్వైజర్ మస్తాన్ వల్లి, మైనారిటీ రైట్స్ ఫోరం నాయకులు షేక్. గౌసుల్లా, వెంకట రమణ పలు అంశాలపై మంత్రికి విన్నవించారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు వెల్లడించారు.

క్రీడలకు పుట్టినిల్లు నందలూరు

విశాలాంధ్ర-నందలూరు: కళలకు, క్రీడలకు పుట్టినిల్లు నందలూరు అని, అంతేకాకుండా దేశంలో అత్యున్నత సర్వీసుల్లో ఐఏఎస్, ఐపీఎస్ లతో పాటు, రాజంపేట ఎమ్మెల్యేలుగా ఈ మండలం వారే ఎక్కువగా ప్రాతినిధ్యం వహించారని మాజీ జెడ్పిటిసి ఎల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివ ప్రసాద్‌లు పేర్కొన్నారు. ఆదివారం వారు యంగ్ మెన్స్ కారమ్స్ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న దక్షిణ భారతస్థాయి క్రీడా పోటీలను తిలకించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ క్రీడల్లో సైతం జాతీయ, రాష్ట్ర స్థాయిలో రాణించ నందలూరు మండల కీర్తిని దేశం నలుమూలల చాటి చెప్పారన్నారు. భావితరాల యువత వీరిని ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ టోర్నమెంట్ సింగల్ విజేతకు రాజంపేట పార్లమెంటు జనసేన ఇన్చార్జి ఎల్లటూరు శ్రీనివాసరాజు 25వేల రూపాయలు, సమ్మెట శివప్రసాద్ 10000 రూపాయల బహుమతులను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు బిఎన్ శంకర్, ఆర్ముగం విశ్వనాథ్, షమీఉల్లాఖాన్, నారాయణ, తోట శివశంకర్, గ్రీష్మంత్ రెడ్డి, సుధాకర్, నాగభూషణ్, శ్యామ్ రాజ్, తిప్పాయపల్లె ప్రశాంత్ వివిధ పార్టీలకు చెందిన స్థానిక నేతలు, సౌత్ ఇండియా పరిధిలోని వివిధ రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొన్నారు.

హామీలు సూపర్ హిట్ అని చెప్పడం హాస్యాస్పదం

విశాలాంధ్ర-పోరుమామిళ్ళ రూరల్: సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అయ్యాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,కూటమి నాయకులు పదే పదే చెప్పడం హాస్యాస్పదమని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. ఆదివారం పోరుమామిళ్ళలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలలో ప్రధానమైన హామీలు ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదన్నారు. నిరుద్యోగ యువతకు సంబంధించి ప్రతినెల నిరుద్యోగ భృతి కింద ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు ఇస్తామని సూపర్ సిక్స్ హామీలలో చెప్పడం జరిగింది. 16 నెలలు అయినప్పటికీ ఇప్పటివరకు మూడు రూపాయలు ఇవ్వలేదు. ఈ 16 నెలల్లో ఒక్కొక్కరికి 48 వేల రూపాయలు కూటమి ప్రభుత్వం ఎగ్గొట్టింది. రాష్ట్రంలో 20 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. ఈ విధంగా నిరుద్యోగ యువతను కూటమి ప్రభుత్వం నమ్మించి మోసగించిందని తులసి రెడ్డి విరుచుకుపడ్డారు. ఇప్పటికైనా వట్టి మాటలు కట్టిపెట్టి వచ్చే నవంబర్ ఒకటో తారీకు నుంచి ప్రధానమైన ఈ మూడు హామీలను అమలు చేయాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిసిసి సభ్యులు, పోరుమామిళ్ల మండల శాఖ అధ్యక్షుడు డాక్టర్ అన్వర్, ముజాహిద్, సలావుద్దీన్, రఫీ, ఇలియాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు అరికట్టాలి

విశాలాంధ్ర-వీరబల్లి: ప్రభుత్వ జూనియర్ కళాశాల వీరబల్లి నందు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా ఐదవ రోజు దత్తత గ్రామమైన పెద్ద మాదిగ పల్లి నందు బాల్య వివాహాలు నియంత్రణపైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పల్లెలోని ప్రజలందరినీ మానవ హరంగా ఏర్పాటు చేసి చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల ఆలోచన శక్తి లేకపోవడం శారీరకంగా మానసికంగా బాలికలు ఇబ్బందులు ఎదుర్కొంటారని, కుటుంబంలో అనేక సమస్యలకు కారణమవుతాదని 21సంవత్సరాలు వయసు వచ్చిన తర్వాతనే వివాహం చేయాలని దీనివలన ఆలోచించే విధానం పెరిగి కుటుంబాన్ని సరైన క్రమంలో తీసుకువెళ్తారని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కర్ తెలియజేయడం జరిగింది, అలాగే మరో అధ్యాపకులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలు పూర్తి నిషేధమని చట్టరీత్యా నేరం కనుక జైలు శిక్షకు అర్హులని ఎవరు కూడా బాల్య వివాహాలు చేయకూడదని తెలియజేశారు, మరో అధ్యాపకుడు ప్రసాద్ మాట్లాడుతూ చదువు పూర్తి అయిన తర్వాతనే జీవితంలో స్థిరపడిన తర్వాతనే వివాహాలు చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో 50 మంది వాలంటీర్లు పాల్గొనడం మధ్యాహ్నం చక్కటి భోజనాన్ని తయారు చేసి వడ్డించడం జరిగింది.

సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు

విశాలాంధ్ర- రాయచోటి రూరల్: స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు కార్యకర్తలుతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలు, అర్జీలు మంత్రి కి సమర్పించారు. ప్రతి ఒక్కరి సమస్యను ఓర్పుతో విని, సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి గారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కొంతమంది అధికారులు, నాయకులు మంత్రికి దుశ్యాలువా పుష్ప గుచ్చములతో ఘనంగా సన్మానించారు.

గ్యార్మి పండుగ జరుపుకున్న కూరగాయల వ్యాపారస్తులు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: ముస్లింల గ్యార్మీ ప్రత్యేకత అనేది షేక్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ (ర) స్మారకార్థం జరుపుకునే ఒక ప్రత్యేక పండుగ. ఈ పండుగను ప్రతి సంవత్సరం ఇస్లామిక్ చాన్ నెల అయిన రబీ-అల్-ఆఖిర్ 11వ రోజున జరుపుకుంటారు. అందలో భాగంగానే రాయచోటి పట్టణంలోని వీరభద్ర స్వామి టెంపుల్ ఎదురుగా ఉన్న మార్కెట్ నందు కూరగాయల వ్యాపారస్తులందరూ సంయుక్తంగా కలిసి గ్యార్మి పండగ సందర్భంగా అందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ముస్లిం మైనార్టీ నేతలు షేక్.జాకీర్ హుస్సేన్, షేక్.ఫయాజ్ అహ్మద్, షేక్.రియాజుర్ రెహమాన్, రౌనఖ్ హుస్సేన్, వైయస్సార్ ఖదీర్, చిల్లీస్ ఉమర్, బాబులు బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.